అనంతపురం/శ్రీ సత్యసాయి







తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 01 సెప్టెంబర్ 2025 పేజీలు : 04

# అనంత వీధుల్లో జనమే జనం..

- గణేష్ నిమజ్జనంతో భక్తుల ఆనంద హేల
- ఎటు చూసినా పోలీస్ భారీ బందోబస్తు





అనంతపురం నగరంలో ఆదివారం గణేష్ నిమజ్జనం పురస్కరించుకుని గణేష్ విగ్రహ ప్రతిమలు ఊరేగింపులు, భక్తుల ఆనంద హేల దృశ్యాలు



**అనంతపురం, ఆగస్టు 31, (ప్రభాతవార్త బ్యూరో)**

అనంతపురం నగరం లోని ప్రధాన వీధులు ఆదివారం పొద్దు పోయేవరకు జనంతో కిటకిట లాడాయి. వివిధ కాలనీ నుంచి, చుట్టుపక్కల గ్రామాలనుంచి పెద్ద ఎత్తున గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని, విగ్రహ ప్రతిమలను చూసేందుకు వీక్షించేందుకు జనం భారీ ఎత్తున తరలివచ్చారు. సప్తగిరి సర్కిల్, క్లాక్ టవర్, శ్రీకంఠ సర్కిల్, పాతూరు, తదితర ప్రధాన రోడ్లతోనే కాకుండా చిన్న చిన్న రోడ్లల్లో కూడా భక్తులు తరలివచ్చారు. వివిధ కాలనీలో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో స్థానికంగా ఏర్పాటు చేసుకున్న గణేష్ విగ్రహ ప్రతిమలను వివిధ సంస్కృతి కార్యక్రమాలను నిర్వహిస్తూ గణేష్ నిమజ్జనానికి ముందుకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిమలు ఎదురుగా డీజేలు పెట్టుకుని పెద్ద పెద్ద సౌండ్స్ యువకులు డాన్స్ చేస్తూ, రంగులు చల్లుకుంటూ ముందు కదిలారు. కొందరైతే భజనలు, కోలాటంలు, డ్రమ్స్, తదితర వాయిద్యాలను వాయించడం ద్వారా భక్తులు కనువిందు వేశారు. చిన్న పెద్ద అని తేడా లేకుండా కుటుంబ సభ్యులు ఇళ్ల నుంచి గణేష్ విగ్రహ ప్రతిమలను చూసేందుకు ప్రధాన రోడ్లన్నీ రావడంతో రోడ్లన్నీ జనంతో కిట కిట లడాయి. సప్తగిరి సర్కిల్లో గణేష్ ఉత్సవ సమితి ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహ ప్రతిమ భక్తులను ప్రధానంగా ఆకట్టుకుంది.. జిల్లా ఎస్పీ జగదీష్ నేతృత్వం లో స్థానిక పోలీసు అధికారులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడంతో ప్రశాంతంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం ముగిసింది.. సోమవారం తెల్లవారుజామున వరకు గణేష్ నిమజ్జల కార్యక్రమం నిర్వాహకులు నిర్వహిస్తూ వచ్చారు. ఫోటో రైట్ అప్... అనంతపురం నగరంలో ఆదివారం గణేష్ నిమజ్జనం పురస్కరించుకుని గణేష్ విగ్రహ ప్రతిమలు ఊరేగింపులు, భక్తుల ఆనంద హేల దృశ్యాలు

# సూపర్ సిక్స్ పథకాలు.. సూపర్ హిట్ అని మహిళలంటున్నారు

- స్త్రీశక్తి పథకం విజయోత్సవ సభలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- అనంతపురం రూరల్ మండలంలో మహిళలతో భారీ ర్యాలీ
- డ్వాక్రా మహిళలకు రూ.23 కోట్ల రుణాల పంపిణీ



మహిళలతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న మహిళలు

**అనంతపురం రూరల్, ఆగస్ట్ 31 ప్రభాతవార్త :**

వైసీపీ నాయకులకు కళ్లు, చెవులు ఉన్నా,కనపడలేదు, వినపడలేదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సూపర్ సిక్స్ సూపర్,హిట్పేరుతో అనంతపురంరూరల్, మండలం పాపం పేటలో స్త్రీశక్తిపథకంవిజయోత్సవ ర్యాలీ అనంతరం సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలతో కలిసి పాపంపేట జియో ఆఫీస్ నుండి జొన్న ఐరన్ మార్ట్ వరకు ర్యాలీ నిర్వహించారు. మహిళలంతా సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. అనంతపురం రూరల్ మండలంలోనిడ్వాక్రామహిళలకు 23కోట్ల రూపాయల రుణాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. మండల పరిధిలో మొత్తం236 సంఘాలు ఉండగా 1700మంది మహిళలకు లబ్ధి చేకూరనుంది. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతమాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు అమలు చేసి ధైర్యంగా ప్రజల్లోకి వస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఏ మహిళను కదిలించినా సంతోషం కనిపిస్తోందన్నారు. మహిళల విద్యాభివృద్ధికి 2004 లోనే సైకిళ్లను పంపిణీ చేసిన ఘనత చంద్రబాబుకేదక్కుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు మహిళల అభ్యున్నతిలో అద్భుత ఫలితాలు ఇస్తున్నాయని.. సూపర్ సిక్స్ అని చెప్పి, సూపర్ హిట్ చేసి చూపించామన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం ఒకేసారి వెయ్యి పెంచి 4 వేల రూపాయలు పింఛన్, ఇంట్లో ఎంతమంది ఉన్నా అందరికీ తల్లికి వందనం కింద 13వేల ఆర్థిక సాయం, అన్నదాత సుఖీభవ మొదటి విడతగా 7 వేలు, దీపం పథకం కింద ఉచితంగా మూడు సిలిండర్లు, మెగా డీఎస్సీ ద్వారా 16వేల 347 టీచర్పోస్టులుఇచ్చామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంలో చంద్రబాబు నాయుడు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలు చాలా ఆనందంగా ఉన్నారన్నారు. మహిళలకు ఎప్పుడూ లేని విధంగా రుణాలు ఇస్తున్నారని సునీత అన్నారు. ప్రభుత్వం ఇన్ని మంచి పనులు చేస్తుంటే సైకో జగన్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు ఇష్టమొచ్చినట్టు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఏ రోజైనా ధైర్యంగా ఇలా జనంలోకి వచ్చారా అని నిలదీశారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ప్రభుత్వం పై నిత్యం విష ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. మేము పథకాలు ఇచ్చామో లేదో మీ ఇంట్లో పని చేసే వారిని అడిగినా చెబుతారన్నారు. పార్టీలకతీతంగా ఇప్పటికే అన్ని పథకాలు అమలు చేస్తున్నామని.. త్వరలోనే ప్రతి మహిళకు 1500అందించే పథకంకూడాప్రారంభమవుతుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే సునీత మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. అనంతపురం నుంచి కళ్యాణదుర్గం మార్గంలో కురుగుంట వరకు మహిళలతో మాట్లాడుతూ జీరో ఫేర్ టికెట్ తీసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలతోవారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వలన ఎంత మేర మీకు లబ్ధి కలుగుతోందన్నది ఆరా తీశారు. మహిళలు ఈ పథకంపై సంతోషం వ్యక్తం చేయడమే కాకుండా.. ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోను ఢీకొన్న 407 వాహనం

- రోడ్డు ప్రమాదంలో వ్యవసాయ కూలీలు ఇద్దరు మృతి, మరి కొందరికి తీవ్ర గాయాలు
- ఆటో బోల్తా పడి ఒకరు అక్కడికక్కడే మృతి,మరొకరు చికిత్స పొందుతూ మృతి మిగిలిన వారికి తీవ్ర గాయాలు



రోడ్డు ప్రమాదానికి గురై దెబ్బతిన్న వాహనం



మృతి చెందిన మల్లెల లక్ష్మీదేవి (ఫైల్ ఫోటో)



మృతి చెందిన వల్లపు లక్ష్మీ నరసమ్మ

**కొత్తచెరువు ఆగస్టు 31 ప్రభాతవార్త**

శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండల పరిధిలో మైల సముద్రం గ్రామ సమీపంలో ఆదివారం ఉదయం 7.45 నిమిషాల సమయంలో ఆటోను 407 (ఫోర్ నాట్ సెవెన్ )వాహనం ఢీ కొన్న సంఘటన చోటు చేసుకుంది ఆటో బోల్తా పడడంతో ఆటోలో ప్రయాణిస్తున్న కూలీలు బుచ్చయ్య గారి పల్లి గ్రామానికి చెందిన వల్లపు లక్ష్మీ నరసమ్మ (76) వైఫ్ ఆఫ్ వెంకటన్న అక్కడికక్కడే మృతి చెందగా, మల్లెల లక్ష్మీదేవి (59) వైఫ్ ఆఫ్ ఈశ్వరయ్య అంబులెన్స్ లో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి చికిత్స పొందుతూ మృతి చెందారు కొత్తచెరువు సిఐ జిఎం శంకర్ తమ సిబ్బందితో కలిసి ఘటన స్థలాన్ని సందర్శించి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. పోలీసులు అందించిన వివరాల మేరకు బుక్కపట్నం మండలం బుచ్చయ్య గారి పల్లి కి చెందిన ఆటో డ్రైవర్ చింతకాయల గోపాల్ తన ఆటోలో వెంకటం పల్లి గ్రామానికి వ్యవసాయ పనుల కోసం కొంతమంది కూలీలతో వెళుతుండగా, చెన్నె కొత్తపల్లి మండలం చిన్నపరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చుక్కలూరి రవీంద్రారెడ్డి చెందిన 407 (ఫోర్ నాట్ సెవెన్ )వాహనం బుక్కపట్నం వైపు వెళుతుండగా మైల సముద్రం సమీపంలో ఆటో ను , 407 వాహనం బలంగా ఢీకొనడంతో ఆటో రోడ్డుకు సమీపంలో బోల్తా పడింది వారిలో మల్లెల లక్ష్మీదేవి చికిత్స పొందుతూ మృతి చెందగా,వల్లపు లక్ష్మీ నరసమ్మ (76) అక్కడికక్కడే మృతి చెందింది. అదే ఆటలో ప్రయాణిస్తున్న మరి కొంతమంది రమాదేవి, గంగమ్మ, లక్ష్మీదేవి, చిన్న నాగమ్మ, వెంకట నారాయణమ్మ, గౌరమ్మ, వెంకటలక్ష్మి, లక్ష్మమ్మ మహిళలకు ఆటో డ్రైవర్ కి తీవ్ర గాయాలయ్యాయి వెంటనే అంబులెన్స్ సహాయంతో వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించారు మృతురాలు మల్లెల లక్ష్మీదేవి కుమార్తె దేవా రెంటి శివలక్ష్మి వైఫ్ ఆఫ్ దేవా రెంటి చంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ జిఎం శంకర్ తెలిపారు మృతి చెందిన ఇద్దరు మహిళలకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు పంచనామా నిర్వహించి వారి బంధువులకు బాడీలను అప్పగించడం జరిగింది.

# అనంతలో టిడిపి వర్గీయుల దౌర్జన్యం

- కోట్లు విలువచేసే భవనాన్ని బలవంతంగా స్వాధీనం - ఫిర్యాదు చేసినా స్పందించని స్థానిక పోలీసులు

**అనంతపురం, ఆగస్టు 31, (ప్రభాత వార్త బ్యూరో)**

అనంతపురం నగరం లో సాయి నగర్ మూడో క్రాస్ లో కోట్లు విలువచేసే ఒక భవనాన్ని ఒక టిడిపి నేత బలవంతంగా తన అనుచరుల ద్వారా స్వాధీనం చేసుకున్నట్లు తెలియ వచ్చింది. గతంలో ఒక ప్రముఖ ప్రైవేట్ హాస్పిటల్ ను ఆ భవనంలో నిర్వహించేవారు. ఆ భవనాన్ని ఒక న్యాయవాది కొనుగోలు చేసి నూతన భవనాన్ని నిర్మించారు. గత ఎన్నికల్లో తాడపత్రి నియోజకవర్గానికి వైసీపీ తరఫున బరిలో దిగిన కేతిరెడ్డి పెద్దారెడ్డి తరుపున లీగల్ ఎలక్షన్ ఏజెంట్ గా కళ్యాణ్ దుర్గం ప్రాంతానికి చెందిన న్యాయవాది సత్యనారాయణ రెడ్డి వ్యవహరించారు. టిడిపి వర్గీయులు స్వాధీనం చేసుకున్న ఆ భవనం సత్యనారాయణ రెడ్డి కు చెందినదని సమాచారం.. వైసీపీ నేతకు ఎన్నికల్లో చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ గా వ్యవహరించినందుకే ఆ భవనాన్ని దౌర్జన్యంగా ఆక్రమించారా? ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయన్నది చేయాల్సి ఉంది. కొట్లాది రూపాయల ఖర్చుతో కొనుగోలు చేసి ఆధునికరిస్తున్న తన భవనాన్ని కొందరు టిడిపి వర్గీయులు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని, ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని సత్యనారాయణ రెడ్డి గతంలో పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అయితే స్థానిక పోలీసు అధికారులు న్యాయవాది ఫిర్యాదు పై స్పందించలేదని తెలియ వచ్చింది.. ఇదిలా ఉండగా దౌర్జన్యంగా ఆ భవనాన్ని ఎందుకు ఆక్రమించారు? దాని వెనుక ఎవరున్నారు? ఎందుకు పోలీసు అధికారులు స్పందించడం లేదన్నది తెలియాల్సి ఉంది.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనంతపురం నగరంలో వివిధ సంఘటనలు, దౌర్జన్యంగా భవనాలు, స్థలాలు ఆక్రమణలు జరుగుతున్నట్లు ఆరోపణలు బలంగా ఉన్నాయి.. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు కూడా ఫిర్యాదులు అందిన విషయం తెలిసిందే.. జిల్లా ఎస్పీ జగదీష్, తదితర పోలీసులు అధికారులు ఈ సంఘటనపై స్పందించాలని బాధితులు కోరుతున్నారు..

# దా(తా)డిపత్రిలో రణరంగం..!

- వినాయక నిమజ్జనంలో తెదేపా వర్గాల మధ్య ఘర్షణ
- పరస్పరం రాళ్లదాడులు..పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన రగడ



అల్లరిమూకలను చెదరగొడుతున్న పోలీసులు



జేసీ ప్రభాకర్‌రెడ్డిని చుట్టుముట్టిన కాకర్ల అనుచరులు



పోలీసులకు పరిస్థితిని వివరిస్తున్న కాకర్ల రంగనాథ్



పోలీసులే నిమజ్జనానికి తీసుకొనిపోతున్న కాకర్ల వాహనం

**తాడిపత్రి, ఆగస్టు 31, ప్రభాతవార్త**

అధికార పార్టీకి చెందిన ఇద్దరు నాయకుల అనుచరుల పరస్పర దాడులతో తాడిపత్రిలో వినాయక నిమజ్జనం ఆదివారం వివాదాస్పదంగా మారింది. అరుపులు కేకలు, కర్రలు, రాళ్లతో ఒక్కసారిగా తాడిపత్రి పట్టణంలోని ప్రధాన రహదారి రణరంగాన్ని తలపించింది. తెదేపా నాయకులు జేసీ ప్రభాకర్‌రెడ్డి, కాకర్ల రంగనాథ్‌ల మధ్య నివురుగప్పిన నిప్పులా ఉన్న అసంతృప్తి ఒక్కసారిగా నిమజ్జనం సందర్భంగా అగ్గిరాజుకుంది. నువ్వెంత అంటే నువ్వెంత అనే స్థాయిలో ఇద్దరు నాయకుల మధ్య రేకెత్తిన మాటల యుద్ధం కాస్తా రాళ్లదాడిగా మారింది. తాడిపత్రి పట్టణ వ్యాప్తంగా ఆదివారం నిర్వహించ తలపెట్టిన వినాయక నిమజ్జనం ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కావాలనేది జేసీ ప్రభాకర్‌రెడ్డి నేతృత్వంలోని నిర్వహకుల ఆలోచన. ఆ ఆలోచన ప్రకారమే అన్ని విగ్రహాలు శోభాయాత్రలో పాల్గొంటూ ముందుకు సాగాయి. సాయంత్రం 3 గంటల ప్రాంతంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కాకర్ల రంగనాథ్ ఆధ్వర్యంలో వస్తున్న వినాయక విగ్రహ తరలింపు వాహనానికి ఎదురెళ్లిన జేసీ ప్రభాకర్‌రెడ్డి అన్ని వాహనాలతో పాటు రావాల్సిందని, త్వరగా కదలాలని రంగనాథ్‌కు సూచించడం, అది చెప్పడానికి మీరెవరంటూ రంగనాథ్ వాదించడంతో మాటా మాటా పెరిగి ఘర్షణకు దారి తీసింది. జై జేసీ అంటే...జై కాకర్ల అంటూ ఇరు వర్గాల అనుచరులు చేసిన అరుపులు, కేకలతో ఒక్కసారిగా పరిస్థితి చేయిదాటిపోయింది.

పోలీసులు జోక్యం చేసుకొని ఇద్దరు నాయకులకు సర్దిచెప్పడంతో తాత్కాలికంగా గొడవ సద్దుమణిగింది. కాకర్ల రంగనాథ్ వాహనం రామచంద్ర లాడ్జి వద్దకు రాగానే ఎదురుగా జేసీ అనుచరులు పెద్ద ఎత్తున తరలివచ్చి మరోసారి ఘర్షణకు దిగారు. జేసీ వర్గీయులు రాళ్లదాడికి దిగడంతో మరోసారి పోలీసులు రంగ ప్రవేశం చేయాల్సి వచ్చింది. రామచంద్ర లాడ్జి వద్ద పరిస్థితి రణరంగాన్ని తలపించడంతో పోలీసులు లాఠీలకు పనిచెప్పి, ఇరువర్గాల అనుచరులను చెదరగొట్టి ఘర్షణ వాతావరణాన్ని అదుపులోకి తీసుకొని వచ్చారు. కాకర్ల రంగనాథ్ వాహనాలు దెబ్బతినడం, పోలీసులే రంగనాథ్ వాహనాన్ని నిమజ్జనం వరకు తరలించడం జరిగింది. అనంతరం పోలీసులు ఇరు వర్గాలకు చెందిన నాయకులను వారి ఇళ్లవద్దకు సాగనంపి పరిస్థితిని అదుపులోకి తీసుకొని వచ్చారు. ప్రశాంతంగా..ఉత్సాహంగా జరగాల్సిన నిమజ్జన సమయంలో ప్రధాన రహదారిపై రాళ్లదాడి చోటు చేసుకోవడంతో జనం భయభ్రాంతులకు గురయ్యారు. కాకర్ల రంగనాథ్ వర్గానికి చెందిన ముగ్గురికి తీవ్రగాయాలవడంతో ఆసుపత్రికి తరలించారు. అధికార తెదేపాకు చెందిన ఇద్దరు బలమైన నాయకుల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడం, పరస్పరం రాళ్లు రువ్వుకోవడం నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇకపై చట్టాన్ని ఎవరు అతిక్రమించినా కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ సంఘటనల నేపథ్యంలో కాకర్ల రంగనాథ్ ఇంటి వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సంఘటనపై అధిష్టానం నుంచి తమకు ఫోన్ వచ్చినట్లు, సమాచారమంతా చేరవేసినట్లు కాకర్ల రంగనాథ్ విలేకరులతో పేర్కొన్నారు. జిల్లాలోని పార్టీ పెద్దలతో ఇక్కడ జరిగిన విషయాలను వివరించి త్వరలోనే జిల్లా కేంద్రంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 31 ప్రభాతవార్త**

నేడు అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు సమస్యలకు సంబంధించి గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి :మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# 15వ ఆర్థిక సంఘం నిధులతో నైనా సర్పంచుల కష్టాలు తీరేనా.?




- గ్రామాలలో సర్పంచులు చేసిన పనులకు బిల్లులు చెల్లిస్తారా, లేకపోతే అధికారులతో ఎమ్మెల్యేలు మోకాలు అడ్డు వేస్తారా!
- సర్పంచులు ఎంపీటీసీలు చేసిన అభివృద్ధి పనుల బిల్లులు లక్షల్లో రావాల్సి ఉంది.
- సర్పంచులు ఎంపీటీసీలు ఆశలన్నీ 15వ ఆర్థిక సంఘం నిధులపైనే.
- ఈ నిధులతోనైనా సర్పంచులు ఎంపీటీసీలు గట్టెక్కె?

**అనంతపురం రూరల్, ఆగస్ట్ 31 ప్రభాతవార్త**

అనంత జిల్లా పరిధిలో 32 మండలాలలోని గ్రామాలలో సర్పంచులు ఎంపీటీసీలు లక్షల రూపాయల వెచ్చించి ప్రజలకు అవసర మైన మోలిక సదుపాయాలు సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలవలు, వీధిలైట్లు, తాగునీటి పైపులైన్లు పనులు చేయించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత , పంచాయతీల అభివృద్ధి కోసం రాష్ట్ర నుంచి ఎటువంటినిధులుకేటాయించకపోగా కేవలం కేంద్రం అందించే ఎనర్జీఎఫ్ నిధులతో గ్రామాలలో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు కూటమి ప్రభుత్వానికి చెందిన దిగువ స్థాయి నాయకులు ఏర్పాటు చేశారు. అయితే గ్రామాలకు అరా కోరగా వచ్చే సాధారణ నిధులు నెలనెల గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాలు చెల్లింపులకు సరిపోయి మిగిలిన నిధులు సర్పంచులు ఎంపీటీసీలు చేసిన అభివృద్ధి పనుల బిల్లులు కొంత చెల్లించడం జరుగుతుంది. అయితే గత ప్రభుత్వంలో సర్పంచులు ఎంపీటీసీలు గ్రామాలలో లక్షల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత సర్పంచులు ఎంపీటీసి లు గ్రామాలలో అభివృద్ధి పనులకు ఆరాకొరగా బిల్లులు చెల్లిస్తూ, మిగిలిన బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేస్తుండడంతో గ్రామాలలో సర్పంచులు ఎంపీటీసీ ఎంపీటీసీలు అభివృద్ధి పనుల కోసం చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేస్తుండడంతో ఈ నిధులతోనైనా మేము చేసిన అభివృద్ధి పనుల బిల్లులు అధికారుల చెల్లించి మేము పడుతున్న ఆర్థిక ఇబ్బంది లను తీర్చుతారా! లేకపోతే యధా రాజా తథా ప్రజా అన్న రీతిలో ముందుకు సాగుతారా అని పలువురు సర్పంచులు ఎంపీటీసీలు గుసగుస లాడుకోవడం జరుగుతుంది. గ్రామాలలో మేము చేసిన అభివృద్ధి పనుల బిల్లులు 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి అధికారులు చెల్లిస్తారా లేక పోతే కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యేలు అడ్డు పుల్ల వేస్తే చెల్లించరా అనే సందిధంలో గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచులు, ఎంపీటీసీలు పడినట్లు సమాచారం. గ్రామాలలో అభివృద్ధి పనులు చేసి లక్షల్లో బిల్లులు పెండింగ్ లో ఉన్న సర్పంచులు ఎంపీటీసీలు, దిగువ స్థాయి నాయకుల ఆశలు అన్ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులపైనే ఉన్నాయి, ఈ నిధులతో అయినా వారు కష్టాలు నెరవేరేనా, లేకపోతే గ్రామాలలో వారు చేసిన అభివృద్ధి పనుల బిల్లులు అధికారులు అరకొరగా చెల్లించి స్నేహితులు దులుపుకుంటారా అనే ఆలోచనలో సర్పంచులు ఎంపీటీసీలు దిగువ స్థాయి నాయకులు పడినట్లు సమాచారం. ఏది ఏమైనా గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు ఎంపీటీసీలు దిగవ స్థాయి నాయకులు అప్పులు చేసి ప్రజలకు అవసరమైన మోలిక సదుపాయాలు కల్పించారు కనుక వారు చేసిన అభివృద్ధి పనుల బిల్లులు చెల్లింపుకు కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యేలు, అధికారులు సుముఖం చూపుతారని ప్రజలు గుసగుసలాడుకోవడం జరుగుతుంది.

02ATP31_02ATP31.qxd 31-08-2025 PM 10:22 Page 1



# రమానందన్ సేవలు ఆదర్శం

- ఘనంగా జన్మదిన వేడుకలు



స్వామిని సన్మానిస్తున్న దృశ్యం

**హిందూపురం, ఆగస్టు 31, ప్రభాతవార్త**

సమాజంలో ఎంతోమంది ధనవంతులు ఉన్నప్పటికీ దానగుణం అనేది కరువైన నేటి కాలంలో లేపాక్షి ఆలయం కమిటీ చైర్మన్ కరణం రమానందన్ చేస్తున్న సమాజ సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శనీయంగా నిలిచాయని ప్రెస్ క్లబ్ పాత్రికేయులు కొనియాడారు. రమానందన్ జన్మదిన వేడుకలు స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ప్రెస్ క్లబ్ ఆధునికరణ కోసం లక్షలాది రూపాయలను అందించిన రమానంద్ స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. లేపాక్షి ఆలయ చరిత్రలో ఏ పాలకమండలి చైర్మన్ కూడా చేయని రీతిలో అభివృద్ధి పనులు చేస్తూ చరిత్ర సృష్టించారని ప్రశంసించారు. ఆధ్యాత్మిక రంగంతోపాటు విద్య, వైద్య రంగాల్లో కూడా ఆయన సొంత డబ్బుతో అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. తదుపరి స్వామి మాట్లాడుతూ తన బాల్యంలోనే మాతృమూర్తిని పోగొట్టుకొని ఎన్నో కష్టాలను అనుభవించి భగవంతుని ఆశీస్సులతో ఈ స్థాయిలో ఉన్నానని తల్లిదండ్రులను ఎప్పటికీ ఎవరు మరిచిపోరాదని అన్నారు. తాను చేస్తున్న సేవా కార్యక్రమాలకు మీడియా ప్రతినిధులు అందిస్తున్న సహకారం జీవితంలో మరిచిపోలేనిదని అన్నారు. సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు, గౌరవాధ్యక్షులు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జె.ప్రకాష్ తదితర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నిమజ్జనం



నిమజ్జనంలో పాల్గొన్న భక్తులు

**లేపాక్షి, ఆగస్టు 31 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షిలో గణేష్ నిమజ్జన కార్యక్రమం భక్తజన సందోహం నడుమ ఘనంగా జరిగింది. బిసి కాలనీ, ఎస్సి కాలనీ, వీవర్స్ కాలనీ, పాత లేపాక్షిలో ఆదివారం మధ్యాహ్నం గణేష్ విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిజెలు, డ్రమ్స్ నడుమ యువత కేరింతలు కొడుతూ నాట్యాలు చేస్తూ టపాసులు పేలుస్తూ గణేష్ విగ్రహాలను ఊరేగించారు. నిర్వాహకులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ఎస్ఐ నరేంద్ర ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ప్రతి వినాయకుని విగ్రహం దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు. వినాయకుని విగ్రహాలను భారీ జన సందోహం నడుమ ఊరేగింపుగా తీసుకువెళ్లి లేపాక్షి పెద్దచెరువులో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.

# జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**మడకశిర టౌన్,ఆగస్టు 31 ప్రభాతవార్త.**



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ట్రస్ట్ సభ్యుడు వరప్రసాద్

జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మడకశిర పట్టణంలోని తేరు వీధి లో ఏకదంతా బాల గణపతి సంఘం సభ్యులు, జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు టి, వరప్రసాద్, సతీమణి మమత ల ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు జరిగాయి. మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలుగు వారి సంప్రదాయ ఏకదంతా బాల గణపతి వినాయక చవితి వేడుకల నేపథ్యానికి సంబంధించిన అంశంపై నిర్వహించిన ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు టి, వరప్రసాద్, సతీమణి మమత లు వ్యవహరించారు. మొదటి బహుమతిని సౌభాగ్యమ్మ, ద్వితీయ బహుమతిని ఝాన్సీ, తృతీయ బహుమతిని లక్ష్మమ్మ లు సంపాదించుకున్నారు. అలాగే సంగీత, సౌమ్య, వాణిలు ప్రోత్సాహక బహుమతులను గెలుచుకున్నారు. జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు ఈ వరప్రసాద్, సతీమణి మమతలు బహుమతులను ప్రదానం చేశారు. ఏటా వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఈ తరహా పోటీలను తమ సంస్థ నిర్వహిస్తుందని అన్నారు. మన భాష, సంస్కృతి, కళలను పరిరక్షించేందుకు సంస్థ విస్తృతంగా కృషి చేస్తుందని ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు టి, వరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమేష్, కాపు రామాంజనేయులు,లక్ష్మి, గురు, బుజ్జి, శ్రీకాంత్, శివకుమార్, ఎస్వి, రామాంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గరుడ గణేశ శోభాయాత్ర



గరుడ గణేష దృశ్యం

**అమరాపురం ఆగస్టు 31 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో గరుడ గణేశ యూత్ ఐకాన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గరుడ గణేశ శోభయాత్ర కార్యక్రమాన్ని ఆదివారం కమిటీ సభ్యులు భక్తులు వైభవంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు రంగురంగుల పూలతో అలంకరణ చేసి విశేష పూజలను నిర్వహించారు. అనంతరం శోభయాత్ర సందర్భంగా స్వామివారి ఊరేగింపు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ జరిగింది. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు శివకుమార్ యాదవ్ తో పాటు గరుడ గణేష్ యూత్ ఐకాన్ కమిటీ అధ్యక్షుడు హరీష్, ఉపాధ్యక్షుడు ప్రశాంత్, కార్యదర్శి రవిబాబు, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, కోశాధికారి ఈరన్న, నెంబర్లు మధు, శివాజీ, ముత్తు, వసంత్, మను, రంగ, అనిల్ ,అశోక్ తదితరులు నాయకులు వాదిరాజ్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు. శుభ యాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎఎస్ఐ రామాంజనేయులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# గణపతి వేడుకలు...గ్రేట్ వేలో గ్రాండ్‌గా సంబరాలు

-రూ.2.60 లక్షలకు గ్రేట్ కృష్ణారెడ్డి వేలంపాటలో దక్కించుకున్న లడ్డు



ముస్తాబైన విగ్రహాలు, వేలం లడ్డును అందచేస్తున్న నిర్వాహకులు

**గోరంట్ల, ఆగస్టు 31 ప్రభాతవార్త**

మండలంలోని పాలసముద్రం వద్ద గల గ్రాండ్స్ స్టే విల్లాస్ గేటు వద్ద గల పవిత్ర వినాయకచవితి పండగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వేడుకల నేపథ్యంలో ఆదివారం నిమజ్జన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రాండ్ స్టే విల్లాస్ చైర్మన్ మాగలూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా గణపతి ఆలయంలో మూలవిరాట్‌కు పూలతో సుందరంగా ఆలంకరించారు. అనంతరం ఆలయం ముందు ఉట్టి కొట్టే కార్యక్రమాలు సాంప్రదాయబద్ధంగా చేపట్టారు. ఈ సందర్భంగా మండపంలో ప్రత్యేక పూజలు అందుకున్న లడ్డు వేలంపాటను ప్రారంభించగా అందులో గ్రేట్ ఇంటర్‌నేషనల్ స్కూల్ హెడ్మాస్టర్ కృష్ణారెడ్డి 2.60 లక్షలకు వేలం దక్కించుకున్నారు. అనంతరం ప్రత్యేకంగా తయారు చేసిన వాహనంలో గణపతి విగ్రహాన్ని ఊరేగించి చెరువులో నిమజ్జనం కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సర్పంచు నరసింహులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు చెన్న కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మేనేజర్ వసంత్ పాల్గొన్నారు.

# భవాని రవికుమార్‌కు స్వాగతం



భవాని రవికుమార్‌ను సన్మానిస్తున్న జనసైనికులు

**గోరంట్ల, ఆగస్టు 31 ప్రభాతవార్త**

కూటమి పదవుల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ స్టేట్ డైరెక్టర్‌గా జనసేన పార్టీ తరపున ఎన్నికైన భవాని రవికుమార్‌ను ప్రకటించడం అభినందనీయమని గోరంట్ల మండలం జనసేన పార్టీ నాయకులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆదివారం భవాని రవికుమార్ బెంగళూరు ఎయిర్ పోర్టు నుండి అనంతపురం వెళుతున్న నేపథ్యంలో గోరంట్ల మండలం పాలసముద్రం క్రాస్‌లో గోరంట్ల జనసేన నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సురేష్. జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్. జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్. పెనుకొండ నియోజకవర్గం నాయకుడు అనిల్‌కుమార్. గోరంట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నరేష్. వానవోలు సింగిల్ విండో డైరెక్టర్ నాగేష్. మండల నాయకులు రాఘవేంద్ర. గాజుల రమేష్. శ్రీనివాసులు. శ్రీరాములు. గోవిందప్ప. శివ, దేవుల చెరువు రమేష్. మునింద్ర, తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు మాజీ ఉద్యోగి మృతి



నివాళులు అర్పిస్తున్న శ్రీనివాసమూర్తి

**గుడిబండ ఆగస్టు 31 ప్రభాతవార్త**

మండల పరిధిలోని బీటిపల్లి గ్రామానికి చెందిన హైకోర్టు మాజీ ఉద్యోగి బసవరాజు (71) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి బిటి పల్లి గ్రామానికి వెళ్లి బసవరాజు పార్థీవ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారితోపాటు తెదేపా మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప,డాక్టర్ కృష్ణమూర్తి,రాజేంద్ర,గంగాధర్, తిమ్మాలాపురం క్రిష్టప్ప ,భీమరాజు, జయన్న, బళ్లెకట్టఈరన్న తెదేపా నాయకులు పాల్గొని పార్థీవ దేహానికి నివాళులర్పించారు.

# టింబక్టు కలెక్టివ్ చిగురు ఆధ్వర్యంలో ఆటలు పోటీలు







ఆటల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యాలు



**చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త**

అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని, టింబక్టు కలెక్టివ్ చిగురు ఆధ్వర్యంలో యువతకు ఆటల పోటీలు, నిర్వహించారు. ఆదివారం స్థానిక సివైఆర్‌సి ప్రాంగణంలో రామగిరి చెన్నేకొత్తపల్లి మండలాల్లోని యువత సంఘాల సభ్యులకు ఆటల పోటీలో స్నేహపూర్వకమైన ఆటలు పోటీలు నిర్వహించారు. ఇందులో టింబక్టు కలెక్టివ్ సంస్థ వ్యవస్థాపకురాలు మేరీ వట్టమట్టం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పుడున్న పరిస్థితుల్లో యువతకు ఏం కావాలి ఏం అవసరాలు ఉన్నాయి, మాట్లాడుకుని యువతతో కలిసి అర్థవంతమైన పనిని కార్యక్రమాలను రూపొందించుకొని టింబక్టు సంస్థతో కలిసి ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. యువత చదువుల పరంగా వారి కెరియర్ ఈ ప్రాంతాల్లో ఉన్న వారికి సమాచారం లేక అందరూ ఒకే రకమైన చదువు ఎన్నుకోవటం కొత్త కొత్త పనులను ఎంపిక చేసుకోవడంలో సహాయం చేయడానికి టింబక్టు కలెక్టివ్ చిగురు ఆధ్వర్యంలో యువతకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మీరంతా పాల్గొని మంచి నైపుణ్యాలను నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని మంచి మార్గం ఎంచుకోవాలని చిగురు మేనేజర్ విబా తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్, లాంగ్ జంప్, షార్ట్ పుట్, టగ్ ఆఫర్ వార్, ఆటలను ఆడించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రామన్న, పూర్ణిమ, మోహన్, యామిని, అబ్దుల్లా, అడవి రాముడు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇందులో 150 మంది యువత సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ క్రీడలను అలవర్చుకోవాలి



పోటీలలో పాల్గొన్న విద్యార్థులతో ఆర్డీటి సిబ్బంది

**బత్తలపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు క్రీడలను అలవర్చుకోవాలని, దీనిద్వారా శారీరక బలం చేకూరు తుందని డిఐడి కో ఆర్డినేటర్‌రామకృష్ణ అన్నారు. ఆదివారం కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ క్రీడా దినోత్సవంను పురష్కరించుకుని మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఆర్డీటి ఆసుపత్రి క్యాంపస్లో ఉన్న చిల్డ్రన్ హోమ్స్ విద్యార్థినీ, విద్యార్థులకు ఈ నెల 29వ తేదీ నుంచి మూడు రోజులు పాటు ఆటల పోటీలను నిర్వహించారు. క్రీడాకారుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యాన్చంద్ జయంతిని పురష్కరించుకుని ప్రతి ఏడాది ఈ రోజు జాతీయ క్రీడాదినోత్సవంను జరుపు కుంటున్నామన్నారు. క్రీడాపోటీల్లో విజేతలను ప్రోత్సహించడం జరుగుతుం దన్నారు. అంతకు ముందు గత మూడు రోజులుగా విద్యార్థులకు ఖోఖో, స్కిప్పింగ్, రన్నింగ్, సైక్లింగ్, ఫుట్బాల్ తదితర ఆటల పోటీలను నిర్వహించారు. పోటీలలో 21 మంది బాలురు. 22 మంది బాలికలు పాల్గొన్నారు. పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పుష్పలత. యల్లప్ప, ఉపాధ్యాయులు సరోజ, గిరిరాజు తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా రామకృష్ణ నాయక్




రామకృష్ణ నాయకులు అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

**ధర్మవరం రూరల్ ఆగస్టు 31 ప్రభాతవార్త**

ధర్మవరం పట్టణంలో బి ఎస్ ఆర్ మున్సిపల్ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న రామకృష్ణ నాయక్ ను యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయ చంద్ర రెడ్డి తెలిపారు. ఆదివారం పరిగి మండలం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సేవా మందిర్ నందు ఏర్పాటుచేసిన జిల్లా యుటిఎఫ్ సమావేశంలో రామకృష్ణ నాయక్ జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల రాజీ లేని పోరాటాన్ని కొనసాగిస్తానని, మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యలతో పాటు అన్నీ ప్రభుత్వ యాజమాన్య ఉపాధ్యాయుల సమస్యల సాధనకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. తనను జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు జిల్లా కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రామక్రిష్ణ నాయక్ జిల్లా కార్యదర్శిగా ఎంపిక పట్ల రాష్ట్ర కార్యదర్శి , సత్య సాయి జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి తో పాటు, ధర్మవరం యుటిఎఫ్ జోన్ నాయకులు లక్ష్మయ్య, అమర్ నారాయణ రెడ్డి, సకల చంద్రశేఖర్, సురేష్, రమేష్, సాయి గణేష్, ఆంజనేయులు, రామాంజనేయులు, రాంప్రసాద్, నాగి రెడ్డి, హరి శంకర్, మేరీ వరకుమారి, లతాదేవి, నాగేంద్రమ్మ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# డ్యూటీ డాక్టరు మరియు సిబ్బంది పై తిరగబడిన వారిపై కేసు నమోదు

**కొత్తచెరువు ఆగస్టు 31 ప్రభాతవార్త**



సిఐ జిఎం శంకర్ కి ఫిర్యాదు చేస్తున్న వాచ్మెన్ బత్తెల గోవింద్

కొత్తచెరువు సామాజిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి నందు డ్యూటీ డాక్టర్ మరియు సిబ్బందిపై తిరగబడిన వారిపై ఆస్పత్రి వాచ్మెన్ బత్తెల గోవింద్ ఆదివారం సీఐ జిఎం శంకర్ కి ఫిర్యాదు చేశారు కొత్తచెరువు లో ప్రభుత్వ ఆసుపత్రి నందు ఉదయం సుమారు 8 గంటల సమయంలో మైల సముద్రం వద్ద ఆటో , 407 వాహనంలు రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని అంబులెన్స్ నందు కొత్తచెరువు గవర్నమెంట్ ఆసుపత్రి నందు చికిత్స నిమిత్తం తీసుకుని రాగా అక్కడ డ్యూటీలో ఉన్న డాక్టరు మరియు సిబ్బంది గాయపడిన వారిపట్ల నిర్లక్ష్యం వహించినారని మృతిచెందిన మల్లెల లక్ష్మీదేవి కి సంబంధించిన బంధువులు మరియు కొంతమంది కలిసి అక్కడ డ్యూటీలో ఉన్న డాక్టరు మరియు సిబ్బంది పైన దురుసుగా ప్రవర్తించినారని వారి విధులకు ఆటంకం కలిగించారని ర ఆసుపత్రి వాచ్ మెన్ బత్తెల గోవింద్ ఫిర్యాదు సిఐ జిఎం శంకర్ కు ఫిర్యాదు చేయగా ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది.

# లక్ష పలికిన పెద్దబజార్ లడ్డూ

**పుట్టపర్తి రూరల్ ఆగస్టు 31 ప్రభాతవార్త**



లడ్డు ప్రసాదంతో లక్ష్మీదేవమ్మ దంపతులు

పుట్టపర్తిలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గణేశుని శోభాయాత్ర పుట్టపర్తి పుర వీధుల్లో వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో ముఖ్యఘట్టమైన లడ్డువేలాన్ని పుట్టపర్తి పెద్ద బజార్ లో విగ్నేశ్వర యూత్ వారు నిర్వహించారు. ఈ వేలం పాటలో పెద్ద బజార్ కి చెందిన బెస్త లక్ష్మీ దేవమ్మ, శంకర దంపతులు లడ్డు ప్రసాదాన్ని 1.08,500 రూపాయలకు దక్కించు కున్నారు. లడ్డూను సొంతం చేసుకున్న భక్తులను కమిటీ వారు పంచలోహ వినాయక విగ్రహం పూలమాలలతో సత్కరించి పుట్టపర్తి వీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆది పూజడైన గణపతి లడ్డును దక్కించు కున్న సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు యువత పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులతో గొడవపడి వెళ్ళిన వ్యక్తి మృతి

**డి.హిరెహాళ్ ఆగస్టు 31 ప్రభాతవార్త**



మృతి చెందిన సన్నమలప్ప

కుటుంబ సభ్యులతో గొడవపడి ఇల్లు వదిలి వెళ్ళిన సన్నమలప్ప(60) మృతి చెందినట్లు ఎస్ ఐ గురు ప్రసాద్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఎస్ఐ అందించిన వివరాల మేరకు డి.హిరెహాళ్ మండలం హీర్దేహల్ గ్రామానికి చెందిన మృతుడు పక్షవాతంతో బాధపడుతుండేవారని ఆగస్టు 23న కుటుంబ సభ్యులతో గొడవపడి ఇల్లు వదిలి వెళ్లడం జరిగిందన్నారు. ఇంటి నుండి వెళ్ళిన వ్యక్తి కనిపించడం లేదని ఆగస్టు 25న కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు. తిరిగి ఆదివారం కుటుంబ సభ్యులు తెలిపిన సమాచారం మేరకు గొడవపడి ఇంటి నుండి వెళ్ళిన వ్యక్తి గ్రామ శివారులో మృతి చెంది కుళ్లిపోయిన శవంను గుర్తించారని ఆయన తెలిపారు. అనారోగ్య కారణంగా మద్యం సేవిస్తూ మృతి చెంది ఉండవచ్చని మృతుడి కుమారుడు హనుమంతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఆయన చెప్పారు.

# మా కష్టసుఖాల్లో భాగస్వాములైన ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం

**పుట్టపర్తి టౌన్ ఆగస్టు 31 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి కీ శే.పల్లె ఉమా గారి 7వ వర్ధంతి కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ పల్లె కుటుంబ సభ్యులు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,శ్రీబాలాజీ విద్యాసంస్థల చైర్మెన్ పల్లె వెంకట కృషకిశోర్‌రెడ్డిలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిన్నటి రోజున (శనివారం) రాప్తాడు మండలం ప్రసన్నాయన పల్లి సమీపంలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలో జరిగిన పల్లె ఉమా వర్ధంతి కార్యక్రమానికి విచ్చేసిన అనంతపురం, శ్రీసత్య సాయి ఉమ్మడి జిల్లా నుంచి ప్రతి ఒక్కరూ అభిమానంతో ఈ వర్ధంతికి వేలాదిగా తరలివచ్చిన పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా పల్లె కుటుంబం రుణపడి ఉంటామ వారు తెలిపారు. నిన్నటి రోజున పల్లె ఉమా గారు చని పోయిన దినం మా కుటుంబానికి ఒక చీకటి రోజు అయినప్పటికీ ఇది మా హృదయంలో ఎంతో బాధిస్తున్నప్పటికీ ,అన్ని పనులు వదులుకొని ఈ వర్ధంతి కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన మరి ముఖ్యంగా పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు చూపిన అభిమానం,ప్రేమ, ఆప్యాయతలు ఆ బాధను మాకు తెలియ కుండా చేశాయనీ భావిస్తున్నాము. దీంతో భవిష్యత్ లో పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల కోసం మా కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,మా కుటుంబానికి మీరు ఇచ్చిన ధైర్యం ,మరువలేనిదన్నారు. మా ప్రాణం ఉన్నంతవరకు ఈ ప్రాంత ప్రజలకు పదవి ఉన్నా లేకపోయినా సేవలు అందిస్తామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మరోసారి పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు తెలిపారు.

# శిల్పారామంలో భరతనాట్యం మహోత్సవం



నాట్య ప్రదర్శన చేస్తున్న నృత్యకారులు

**శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) ఆగస్టు 31 ప్రభాతవార్త**

పుట్టపర్తి శిల్పారామం వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల లో భాగంగా ఆదివారం ప్రత్యేకంగా భరతనాట్యం ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనను శ్రీ నృత్యోదయ నాట్య కళాలయం, ముంబై వారి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు శిల్పారామం పరిపాలన అధికారి ఖాదర్ వలీ తెలిపారు.ఈ సందర్భంగా గురువు డాక్టర్ జయశ్రీ రాజగోపాలన్ శిష్యులు కళారంగాన్ని అలరించారు. మొత్తం 12 మంది కళాకారులు భరతనాట్య నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు. పాల్గొన్నవారి పేర్లు:ఐశ్వర్య హరీష్, సవితా సుబ్రమణియన్, జ్యోతి నారాయణన్, అంజనా మోహన్, మేఘనా జయన్, అక్షయ అయ్యంగార్, శ్రీమతి శ్రీరామ్, వర్షిణి హరీష్, సహనా జైశంకర్, మేధా షా, సహానా సుబ్రమణియన్.ఈ కార్యక్రమానికి కళాభిమానులు అధిక సంఖ్యలో హాజరై భరతనాట్య సౌందర్యాన్ని ఆస్వాదించారని శిల్పారామం పరిపాలన అధికారి ఖాదర్ వల్లి తెలిపారు.

# వినాయకుని లడ్డూను రూ. 85 వేలకు దక్కించుకున్న సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు

**అనంతపురం రూరల్, ఆగస్ట్ 31 ప్రభాతవార్త**





వేలంపాటలో లడ్డూను దక్కించుకొని తీసుకు వెళుతున్న సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు తదితరులు

అనంత రూరల్ మండలం లోని తారకనాథ్ నగర్ లో వినాయక చవితి సందర్భంగా వినాయకుని మండపంలో ఏర్పాటుచేసిన లడ్డుకు వేలంపాట నిర్వహించగా ఆ వేలంపాటలో పలువురు పాల్గొని వేలం నిర్వహించగా ఆ వేలంలో అత్యధికంగా రూ. 85 వేలం పాట పాడి వినాయకుని లడ్డూను ఉప్పర పల్లి గ్రామ సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు దక్కించుకొని స్వామివారి ఆశీస్సులు అందుకుని లడ్డుతోపాటు తీర్థప్రసాదాలు అందుకున్నాడు. స్వామివారి లడ్డు వేలంలో రూ. 85 వేలు కు దక్కించుకోవడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.

# సమాజంలో అత్యుత్తమ రంగాల్లో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ప్రధానమైనది



మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

**పుట్టపర్తి టౌన్, ఆగస్టు 31, ప్రభాతవార్త**

సమాజంలో అత్యున్నతమైన రంగాలలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ప్రధానమైనదని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం పెడబల్లి ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆదివారం సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు దాసరి వెంకటేశు కు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమానికి మాజీ మంత్రి పల్లె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 36 సంవత్సరాలు పాటు ఎంతో అంకితభావంతో విద్యారంగం లో సేవలు అందించిన దాసరి వెంకటేష్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో రాణించడం ఎంతో అదృష్టం అన్నారు. నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదన్నారు. సమాజానికి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. సమాజాన్ని మంచి మార్గంలో నడిపించే శక్తి ప్రతి ఉపాధ్యాయునికి ఉందని అదే మార్గంలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు తమ వంతు పాత్రను పోషించాలని ఉపాధ్యాయులను కోరారు.

# వైభవంగా గణనాథుని నిమజ్జనం

**అమరాపురం ఆగస్టు 31 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పిశివరం గ్రామం నందు రైతు గణపతి సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుని నిమజ్జన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. రంగురంగుల పూలతో అలంకరణ చేసిన ట్రాక్టర్ లో వినాయకుని కూర్చుండబెట్టి పురవీధుల గుండా ఊరేగింపును వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు డప్పు వాయిద్యాలతో పెద్ద ఎత్తున యువకులు మహిళలు గ్రామ ప్రజలు నృత్యాలు చేసుకుంటూ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పి శివరం గ్రామస్తులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చండి

## - భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.రామాంజినేయులు

శింగనమల, ఆగస్టు 31 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన పథకాలను అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 15వ తేదిన జిల్లా లేబర్ కమిషనర్ ఆఫీసు ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.రామాంజినేయులు పేర్కొన్నారు. ఆదివారం ఆయన శింగనమలలో భవన నిర్మాణ కార్మికుల గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 25 లక్షలకుపైగా భవన నిర్మాణ కార్మికులు నిర్మాణ రంగంలో ఉపాధి పొందుతూ, 18లక్షలకుపైగా రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డులో పేర్లు నమోదు చేసుకున్నారని, ఇతర రాష్ట్రాల్లో భవన నిర్మాణ కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని, మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు జరపలేదని వెంటనే ప్రభుత్వం స్పందించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవే ర్చాలని మండల వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులందరూ సెప్టెంబర్ 15వ తేదిన పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా సహాయ కార్య దర్శి భాస్కర్, రామాంజినేయులు, నాగరాజు, కుళ్లాయప్ప, లక్ష్మీదేవి, మునెప్ప, నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

# భావితరానికి పూర్వవిద్యార్థులు ఆదర్శంగా నిలువాలి

## - గురుకృతజ్ఞతా మహోత్సవంలో విశ్రాంత ఉపాధ్యాయులు - పూర్వవిద్యార్థులు వారి కుటుంబ సభ్యులతో పండుగ వాతావరణాన్ని తలపించిన జడ్పీ ఉన్నత పాఠశాల

పామిడి, ఆగస్టు 31 ప్రభాతవార్త

భావితరానికి పూర్వవిద్యార్థులు ఆదర్శంగా నిలువాలని అప్పటి ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, ఉపాధ్యాయులు వెంకటరమణ, విజయలక్ష్మి, విమల, కృష్ణమాచార్యులు, శ్రీరాములు, నాగప్ప, హుసేన్‌ఖాన్, రజియా, కుమారస్వామి పిలుపునిచ్చారు. మండల పరిదిలోని ఖాదర్‌పేట జడ్పీ ఉన్నత పాఠశాలలో 2025-26 సంవత్సరం 10వ తరగతి విద్యన భ్యశించిన పూర్వవిద్యార్థులు గురుకృతజ్ఞతా మహోత్స వాన్ని (పూర్వవిద్యా ర్థుల అపూర్వ సంగమం) ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భ ంగా వారు మాట్లాడుతూ ప్రపంచాన్ని శాసించ గలిగిన ఆయుధం చదువు ఒక్కటే అని అటువంటి లక్ష్యం నెరవేరాలంటే చదువుకు ఉన్నటువంటి విలువ గురించి ప్రతిఒక్కరిలో అవగాహణ పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. పూర్వవిద్యార్థులంతా ఉన్నతమైనే స్థానంలో ఉండటం అభినందించదగ్గ విషయమని వారంతా భావితరానికి ఉండాలంటూ దాదాపు 20 ఏళ్ళ తరువాత ఎక్కడెక్కడో స్థిరపడ్డ వారంతా ఒకేచోట కలిసి విద్య నందించిన గురువులైన మమ్మల్ని గుర్తించుకుని ఇలాంటి ఆహ్లాదకరమైన వాతావరణంలో సన్మానించటం జీవితంలో మరువలేనిదని తమకెతగానో సంతోషాన్ని ఇచ్చిందని వెల్లడించారు. పూర్వవిద్యార్థులు మాట్లాడుతూ ప్రభు త్వ పాఠశాల ల్లో విద్యనభ్యశించిన తామంతా ఉన్నత స్థితిలో ఉన్నామని ఇప్పుడున్న పరిస్థితుల్లో విలువలు మంటగలిసిపోయి చదువుకుంటున్నాము.. అని కాకుండా చదువుకొంటున్నామన్న పరిస్థితి దాపురించటం బాధకరం అన్నారు. జీవితంలో పది మందిని బాదపెట్టి ఎదగటం గొప్ప కాదని.. పది మంది బాదను తీర్చి ఎదగటమే గొప్ప అంటూ అలనాడు గురువులు బోధి ంచిన నీతి సూక్తులను ఆదర్శంగా తీసుకుని వివిధ రంగాల్లో స్థిరపడ్డ మేమం తా ముందుకు సాగుతున్నామని వివరించారు. పూర్వవిద్యార్థులు వారి కుటుం బ సభ్యులతో పెద్దఎత్తున గురుకృతజ్ఞతా మహోత్సవానికి హాజరవ్వటంతో ఖాదర్‌పేట జడ్పీ ఉన్నత పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈకార్యక్రమంలో పూర్వవిద్యార్థులు నక్కా నారప్ప, సత్యనారా యణరెడ్డి, శివకుమార్, హాజీవ్‌ఆలీ, లక్ష్మినారాయణ, పార్వతీశరెడ్డి, దాదాఖలందర్, వీర శ్రీనివాసులు, ఓబులేసు, సుధాకర్, మధుసూదన్‌రెడ్డి, అజయ్, సుఖేంద్ర, విక్రమ్, రాఘవేంద్ర, మస్తాన్‌వళి, నాగార్జున, సూరి, సుధాకర్, షఫీ, భరత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



గురుకృతజ్ఞతా మహోత్సవంలో గురువులతో పూర్వవిద్యార్థులు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వి లవ్ రీడింగ్

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త

జాయింట్ కలెక్టర్, జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సనల్ ఇంచార్జ్ శివ నారాయణశర్మ, అనంతపురం జిల్లా, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. రమ అధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం ఉయ్ లవ్ రీడింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు డాక్టర్ అంకె. రామలింగయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయుడు శ్రీరాములు, రిసోర్స్ పర్సన్ మహేష్ పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థుల చేత పుస్తక పఠనం చేయించి, కథలు చెప్పించి పుస్తక విశ్లేషణ చేసి వీరిలో జ్ఞాపకశక్తిని పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ పి. కమ్మన్న, డి.గోవిందు సహాయ గ్రంథాలయ అధికారి, హేమ మాలిని, ఇందిరమ్మ, ముత్యాలమ్మ, శిరీష కుమారి, ఉజ్జనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



వి లవ్ రీడింగ్ కార్యక్రమంలో పాల్గొన్న గ్రంథాలయ పాటకులు

## ఘనంగా రాధా జన్మాష్టమి వేడుకలు

అనంతపురం కల్చరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త

రాధా జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక హెచ్ఎల్సీ కాలనీలోని శ్రీ కొల్హాపూరి మహాలక్ష్మి అమ్మవారు ఆలయం నుండి ఉదయం ఇస్కాన్ ఆధ్వర్యంలో నగర సం కీర్తన నిర్వహించారు. శ్రీకృ ష్ణుని ఉత్స వ విగ్ర హాన్ని రథంపై ఆశీనులు చేసి హరే కృష్ణ హరే కృష్ణ అంటూ కృష్ణ భక్తులు భక్తిశ్రద్ధలతో సంకీర్తన ఆలపిస్తూ హెచ్ఎల్సి కాలనీలోని పలు వాడలు తిరిగారు. కార్యక్రమంలో ఇస్కాన్ భక్తులు, కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారు ఆలయం సభ్యులు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



రాధాజన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## నిమజ్జనం ప్రశాంతంగా పూర్తి చేయాలి. జిల్లా ఎస్పీ జగదీష్.

అనంతపురం రూరల్, ఆగస్ట్ 31 ప్రభాతవార్త :

గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా పూర్తయ్యేలా చూడాలని ఎస్పీ జగదీష్ సిబ్బందికి సూచించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగే రాచనపల్లి సమీపంలోని అక్కమ్మ గార్ల గుడి వద్ద గల వంక ను ఆదివారం రూరల్ సిఐ ఎన్ శేఖర్‌తో కలసి పరిశీలించారు. అపశ్రుతులు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు చేపట్టాలని పోలీసులకు సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో వృద్ధులు, పిల్లలు లేకుండా చూడాల న్నారు. ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా ఉం డేలా చూడాలన్నారు. బారికేడ్లు ఏర్పాటు చేసి గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. వాహనాలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.



నిమజ్జనం చేసే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎస్పి

## కదిరి టీచర్స్ క్రికెట్ టోర్నీ ఫైనల్లో చేరిన ఎన్‌పీకుంట టీం

నంబులపూలకుంట, ఆగస్టు 31 ప్రభాతవార్త

కదిరిలో జరుగుతున్న ఉపాధ్యాయుల క్రికెట్ టోర్నీలో ఎన్‌పీ కుంట ఉపాధ్యాయుల క్రికెట్ జట్టు తలుపుల జట్టుపై 6 వికెట్ల తేడాతో గెలుపొంది ఫైనల్లో ప్రవేశించింది. మొదట బ్యాటింగ్ చేసిన తలుపుల జట్టు 49 పరుగులకు అలౌట్ అయింది. తర్వా త బ్యాటింగ్ చేసిన ఎన్.పీ. కుంట జట్టు 7 ఓవర్లలో 4 వికెట్లను కోల్పోయి విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఆనంద్‌నాయక్ ఎంపికయ్యాడు. ఈ మ్యాచ్‌లో మెంటర్ గంగాధర్ రెడ్డి, ఎంపీ కుంట జట్టు కెప్టెన్ శ్రీనివాసులు, ఎస్.టీ.యూ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డి, రామంజులు యాదవ్, రామమోహన్, శ్రీనివాసులు, చందు, సందీప్, ఆనంద్‌రెడ్డి, నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఆర్గనైజర్లు శ్రీనివాసులు, మహేందర్‌రెడ్డి, యోగి, అశ్వర్థ, రుద్రం రెడ్డి, రమణ, ముబారక్ ఘనంగా నిర్వహించారు.



ఫైనల్‌కు చేరిన ఎన్‌పికుంట జట్టు

## నేడు గుమ్మేపల్లిలో పింఛన్లు పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ - టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ

శింగనమల, ఆగస్టు 31 ప్రభాతవార్త

మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో నేడు (సోమవారం) ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎమ్మె ల్యే బండారు శ్రావణిశ్రీ చేతులు మీదుగా పంపిణీ చేయనున్నట్లు టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ పేర్కొన్నారు. ఆదివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఈ పింఛన్ల పం పిణీ కార్యక్ర మానికి మండల వ్యాప్తంగా కూటమి



గుత్తా ఆదినారాయణ

# శింగనమలలో బైక్, కార్ల రేస్‌లు

## - పెద్ద ఎత్తున తిలకించిన యువత



రేస్ బైక్ రైడింగ్ చేస్తున్న దృశ్యం



రేస్‌లో స్పోర్ట్స్ కారు

శింగనమల, ఆగస్టు 31 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శింగనమల మరువకొమ్మవద్ద గాలిమర్ల దారిలో ఆదివారం ఉదయం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన మోటారు స్పోర్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో బైకు, కార్ల రేసులు నిర్వహించారు. వేగవంతమైన స్పోర్ట్స్ కార్లు, బైకుల విన్యాసాలను తిలకించేందుకు పెద్ద ఎత్తున యువత తరలి వచ్చారు. మొట్టమొదటి సారిగా గ్రామీణ ప్రాంతంలో ఇటువంటి రేసింగ్ నిర్వ హిస్తుండటం ప్రజలు పెద్ద ఎత్తు తరలి వచ్చి ఉత్సాహంగా రేస్‌ను తిలకిం చారు. విన్యాసాలు యువతను ప్రత్యేకంగా ఆకట్టుకుంది.

## డబ్బు చెల్లించకుండా ఇబ్బంది పెడుతున్నాడని పోలీసులకు ఫిర్యాదు

యల్లనూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త

యల్లనూరు గ్రామానికి చెందిన సానే నాగేంద్ర మరియు ఇతని తమ్ముళ్లు అయిన రామమోహన్, చంద్రశేఖర్‌లు తమకు మిగిలిన డబ్బు చెల్లించకుండా వెన్నపూస వెంకటరామిరెడ్డి అనే వ్యక్తి ఇబ్బందికి గురిచేస్తున్నాడని వారు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా వున్నాయి. రామమోహన్, చంద్రశేఖర్‌లకు ఒక్కొక్కరికి 5 ఎకరాలు వ్యవసాయ పొలం ఉండగా అందులో అరటి పంట సాగు చేశారు. ఇందులో 18 టన్నుల అరటిపంట దిగుబడి రాగ గత ఏడాది ఫిబ్రవరి 26వతేదీన నార్పల మండలం, నీలితోట్టిపల్లి గ్రామానికి చెందిన వెన్నపూస వెంకటరామిరెడ్డి అనే అరటికాయల వ్యాపారికి 15 లక్షల రూపాయలకు అమ్మగా ఒక్కొక్కరికి 3 లక్షల రూపాయల చూప్పున 9 లక్షల రూపాయలు ఇచ్చాడని మిగిలిన 6 లక్షల రూపాయలు ఇవ్వకుండా రేపు, ఎల్లుండి అని చెబుతూ ఫోన్ చేస్తే ఎత్తకుండా ఉన్నాడని పెద్దమనుషులు ద్వారా వెళ్లి ఆడిగినా మాపైనే దౌర్జన్యం చేస్తూ నానా మాటలు తిడుతున్నాడని అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు హెడ్‌కానిస్టేబుల్ శంకర్‌నారాయణ కేసు నమోదు చేశారు.

## టీచర్ పోస్టుకు ఎంపికైన నాగార్జునకు ఘనసన్మానం

పుట్లూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త

పుట్లూరు మండలం కడవకల్లు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన దళిత కుటుంబానికి చెందిన బందెల నాగార్జున అనే విద్యార్థి ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన డిఎస్‌సిలో 61వ ర్యాంకు సాధించి టీచర్ పోస్టుకు ఎంపిక య్యాడు. బందెల నాగార్జున తండ్రి బందెల నారాయణ తన చిన్నతనంలోనే చనిపోవ డం జరిగింది. దీందో తల్లి లక్ష్మీదేవి ముగ్గురు చిన్నపిల్లలను భుజాన వేసుకొని రెక్కల కష్టంతో పొట్ట చేత పట్టు కుని రావడం జరిగింది. ప్రస్తుతం బందెల నాగార్జున తల్లి లక్ష్మీదేవి కష్టాన్ని మనసులో పెట్టుకొని డిఎస్‌సిలో ర్యాంకు సాధించి టీచర్ పోస్టుకు ఎంపికై తల్లికి ఒక గౌరవాన్ని తెచ్చిపెట్టాడు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ కార్యదర్శి సూరి ఆధ్వర్యంలో బందెల నాగార్జునను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.పెద్దయ్య, బి.భాస్కర్‌రెడ్డి, మండల కార్యదర్శి కెవిపిఎస్ నాగభూషణ్, జె.పెద్దయ్య, విటి కుల్లాయప్ప, కుటుంబసభ్యులు, తోటి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



టీచర్ పోస్టుకు ఎంపికైన నాగార్జునను సన్మానిస్తున్న దృశ్యం

# ప్రజా సమస్యల పై దృష్టి పెట్టండి..బైక్ రేసులు కార్ రేసులతో ఉపయోగంలేదు

## - జడ్పిటీసీ నీలం భాస్కర్

బుక్కరాయసముద్రం ఆగస్టు 31 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై దృష్టిపెట్టండి కారు, బైక్, రేసులతో ప్రజలకు ఒరిగేదిలేదు కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని బుక్కరాయసముద్రం మండల జడ్పిటీసీ నీలం భాస్కర్ ఆరోపించారు.ఆదివారం విలేకర్లతో మాట్లడుతూ నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో దాదాపు రైతాంగం మీద ఆదారపడి వ్యవసా యం, వ్యవసాయకూలీలగా జీవిస్తున్నారు.ఇప్పటికి సకాలంలో రైతులకు ఎరు వులు అందించలేకపోయారు.ఈ సీజల్లో ఇంతవరకు కాలువలకు నీళ్ళుకూడ వదలేదు, ఇక పంటలు ఎప్పుడువేయాలి,చెరువులకు నీళ్ళతో ఎప్పుడు నింపుతారు.నిర్లక్షంగా వ్యవహరిస్తున్న కూటమిప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందన్నారు.ప్రజాసమస్యలపై దృష్టిపెట్టకుండా పర్యాటక రంగం అభివృద్ధిచెందుతుంది అంటూ బైక్,కార్ రేసులు అంటూ సిటీ కల్చర్‌ని గ్రామీణ యువత మీద రుద్దుతున్నారు.ఈ రేసులవల్ల పర్యాటరంగ అభివృద్ధి కాదు ఈ రేసు నిర్వహిస్తున్న నిర్వహాకులకు ఆర్థికపరంగా అభివృద్ధిచెం౦తారు.నిజంగా మీరు పర్యాటక రంగాన్ని అభివృద్ధిచేయాలను కుంటే నియో జక వర్గంలో ఎన్నో ప్రదేశాలను పర్యాటక ప్రదే శాలుగా మార్చుటకు అనువైన్నపదేశాలు ఉన్నా యి.బైకులు,కార్లు రేసులతో రోడ్లపై తిరిగినంత మాత్రన ఉపాది అవకాశాలు పెరుగుతాయి అనడం అత్యంత సిగ్గుచేటు ఇలాంటి చర్యలు వలన శింగనమల నియోజకవర్గం అభివృ ద్ధిచెందు తు ందనడం మీ అనాగరికం. నిన్న నార్పల మం డలంలో బైక్‌రేస్ వల్ల ఆక్సి డెంట్ జరిగి ఒక వ్యక్తి ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లిన ఘటన మనందికి తెలిసిందే,భవిష్య త్‌లోఇలాం టివి మళ్లీ నిర్వహిస్తే వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ తప్పకుండా అడ్డుకుంటుందన్నారు.



జడ్పిటీసీ నీలం భాస్కర్

# అంబరాన్ని అంటిన గణేషుని నిమజ్జనం శోభాయాత్ర

## - ఆకట్టుకున్న కళాకారుల విన్యాసాలు

తాడిపత్రిటౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త

వినాయకచవితి వేడుకల్లో భాగంగా తాడిపత్రి పట్టణంలో ఆదివారం నిర్వహించిన గణేషుని నిమజ్జనం శోభాయాత్ర అంబరాన్ని అంటింది. పట్టణంలో దాదాపు వందలాది విగ్రహాలను ఏర్పాటు చేశారు. గత ఐదు రోజులుగా పూజలందుకున్న గణనా థుడు ఆదివారం గంగమ్మ ఒడికి చేరాడు. ఇందులో భాగంగా ఉదయం పూజలు నిర్వహించిన మండపాల నిర్వాహకులు మేళతా ళాలు, డ్రమ్స్, బాణసంచా నడుమ వినాయకుని విగ్రహాలను ట్రాక్టర్లు, లారీ లు, ఇతర వాహనాల్లో వుంచి శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ శోభాయాత్ర సిబి రోడ్డు మీదుగా అశోక్‌పిల్లర్, శ్రీఅభ యాంజనేయస్వామి విగ్రహం మీదుగా గాంధీకట్ట వద్దకు చేరుకుంది. అనంతరం అక్కడి నుండి ఆలూరు, శింగన మల, సుగుమంచిపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లి గణనాథు లను నిమజ్జనం చేశారు. నిమజ్జనం వేడుకల్లో మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి నృత్యాలు చేస్తూ అందరిని ఉత్సాహరిచారు. అదేవిధంగా రాజ మండ్రి నుండి రప్పిం చిన కళాకారుల విన్యాసాలు శోభా యాత్రలో ఆకర్షణగా నిలిచాయి. అలాగే యువకులు నృత్యాలు చేస్తూ కేరింతలు కొడుతూ గణేష్ విగ్రహాలను భక్తజన సందోహం మధ్య ఊరేగింపు నిర్వహించారు. వేడుక ల్లో భాగంగా చిన్నాపె ద్దా తేడా లేకుండా మహిళలు, చిన్నారులు రంగులు చల్లుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. దీంతో పండుగవాతావరణం స్పష్టంగా కానవచ్చింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్‌పి రోహిత్‌కుమార్ చౌదరి పర్యవేక్షణలో తాడిపత్రి పట్టణ, రూరల్ సిఐలు సాయిప్రసాద్, శివగంగాధర్‌రెడ్డిలు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జనం సందర్భంగా పలువురు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



నిమజ్జనానికి తరలివెళుతున్న గణనాథులు



ఆకట్టుకుంటున్న నృత్యప్రదర్శన

## వెన్నపూసపల్లిలో రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో

యల్లనూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త

మండలంలోని వెన్నపూసపల్లి గ్రామంలో శింగనమల వైసిపి ఇన్‌చార్జ్ శైలజానాథ్ ఆధ్వర్యంలో ఆదివారం రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా శైలజానాథ్‌కు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ భోగతి నారాయణరెడ్డి స్వాగతం పలి కారు. అనంతరం వైసిపి నాయకులు ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభు త్యం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజల ను అడుగుతూ కరపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయ కులు భోగతి నాగేశ్వర్‌రెడ్డి, మండల కన్వీనర్ శివశంకర్, ప్రతాప్‌రెడ్డి, విష్ణు నారాయణ, దొడ్లో ఓబులేసు, తిరుపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను అందచేస్తున్న శైలజానాథ్

## భక్తులకు ప్రసాదం, మజ్జిగ పంపిణీ

తాడిపత్రిటౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో ఆదివారం జరిగిన వినాయకుని నిమజ్జనంలో పాల్గొన్న భక్తులకు పట్టణంలోని రెడ్డివారిపాళెంకు చెందిన చెన్నా బుచ్చెన్న గారి శ్రీరంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేసి సిబియస్ ప్రవీణ్ తమ భక్తిని చాటుకున్నారు. అదేవిధంగా చింతలయ్య గారి యోగి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. యువకులు ఇరువురూ తమ తల్లిత ండ్రుల ఆదేశాలను అనుసరించి భక్తి కార్యక్రమాల్లో పాల్గొని సేవా కార్యక్ర మాల్లో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సిబి మధు, రుక్మిణి, సింధూ రి రాజి, అమ్మిశెట్టి విజయ, సిసి రంగయ్య, స్వర్ణ, నడిపి రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



భక్తులకు ప్రసాదం పంపిణీలో పాల్గొన్న దృశ్యం

## భక్తులకు తాగునీటి సౌకర్యం

తాడిపత్రిటౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో ఆదివారం జరిగిన వినాయకుని నిమజ్జనంలో పాల్గొన్న భక్తులకు రుద్రశక్తి అర్బన్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో తాగునీటి సౌకర్యం కల్పించారు. పట్టణంలోని సిబి రోడ్డు టౌన్ పోలీస్‌స్టేషన్ పక్కన తాగునీటిని ఏర్పాటు చేసి వినాయకుడి ఊరేగింపులో పాల్గొన్న వేలాది మంది భక్తుల దాహార్తిని తీర్చారు. అడ్వకేట్ ప్రతాప్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, గంగాధర్‌లు కొబ్బరికాయ కొట్టి తాగునీటి సౌకర్యాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రుద్రశక్తి అర్బ న్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు భీమిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి, సువర్ణ, వైష్ణవి, పురందే శ్వర్‌రెడ్డి, గణేష్‌బాబు, రమేష్‌రెడ్డి, పునీత్‌కుమార్, సుధాకర్, సాయితేజ, వేణు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.



తాగునీటిని పంపిణీ చేస్తున్న దృశ్యం

## పేరం స్వర్ణలతను పరామర్శించిన నైరుతిరెడ్డి

తాడిపత్రిటౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త

హైదరాబాద్‌లో బ్రెయిన్ సర్జరీ చేయించుకుని తాడిపత్రి పట్టణంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుం టున్న వైసిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పేరం స్వర్ణలతను ఆదివారం ఆ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షు రాలు వై.నైరుతిరెడ్డి పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు.



పేరం స్వర్ణలతను పరామర్శిస్తున్న నైరుతిరెడ్డి

## బెస్ట్ ఆల్ రౌండర్ లోకేష్‌కు రూ.5 వేలు నగదు అందజేత

యాడికి, ఆగస్టు 31 ప్రభాతవార్త

మండలంలో రాయలచెరువు గ్రామం సివిఆర్ మైదానంలో ఈ నెల 6వ తేదీ ప్రారంభమైన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో రాయలచెరువు గ్రామానికి చెందిన క్రీడాకారుడు లోకేష్ విశేష ప్రతిభ కనబరిచి బెస్ట్ ఆల్‌రౌండర్‌గా ఎంపిక అవ్వడం పట్ల శ్రీవిద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ సుదర్శన్ అతనిని అభినందిస్తూ ఆదివారం 5 వేల రూపాయలు నగదును అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులు మైదానంలో క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని ఇలాంటివారు విద్యార్థులకు ఆదర్శప్రాయాలు కావాలని, సెల్‌ఫోన్ల వలన కలిగే దుష్ఫలితాల గురించి వివరించారు. మానసిక ఉల్లాసం క్రీడలతోనే సాధ్యమవుతుందని తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ తమ పిల్లలను క్రీడలకు ప్రోత్సహించాలని ఆయ న పలు సూచనలు సలహాలు అందించారు. క్రీడాకారులు కూడా సమయం చూసుకొని ఆయా పాఠశాలలో విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన కల్పించాల్సిందిగా ఆయన సూచించారు. అనంతరం విశేష ప్రతిభ కనబరిచిన లోకేష్‌కు బెస్ట్ ఆల్ రౌండర్ ట్రోఫీతో పాటు 5 వేల రూపాయల నగదును అందచేశారు.



బెస్ట్ ఆల్ రౌండర్ లోకేష్‌కు 5 వేలు నగదును అందచేస్తున్న సుదర్శన్

## హెచ్‌ఎంల సంఘం రాష్ట్ర కోశాధికారిగా కె.విజయభాస్కర్ రెడ్డి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త

విజయవాడలోని ఆంధ్ర లయోలా కాలేజీలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో అనంతపురం జిల్లా కు ఉరవకొండ మండలం బుదగవి గ్రామంకు చెందిన ప్రధానోపాధ్యాయుడు కె.విజయభాస్కర్ రెడ్డి రాష్ట్ర కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగినది. ఈ సందర్భంగా విజయభాస్కర్ రెడ్డిని, ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా శాఖ అభినందించింది



కె.విజయభాస్కర్ రెడ్డి

## ఏపీటీఎఫ్ శింగనమల మండలం నూతన కార్యవర్గం ఎన్నిక

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త

ఏపీటీఎఫ్ శింగనమల మండలం నూతన అధ్యక్షులుగా శ్రీనివాసమూర్తి, ప్రధాన కార్య దర్శిగా రామమూర్తి ఏకగ్రీవంగా మరొక్కసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాయల వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్, రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.నర్సి ంహులు శుభా కాంక్షలు తెలిపా రు. ఎన్నికల అధికారులు వెంకటరమణ, అంజలిదేవి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వన్నప్ప, సీనియర్ నాయకులు సూర్యనారాయణ, ఆనంద్, తదితర ఏపీటీఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





నూతన కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

## తాను పంటలు సాగుచేస్తూ...పలువురికి ఉపాధి కల్పిస్తూ - ఆదర్శంగా నిలుస్తున్న సర్పంచు షబ్బీర్



. సాగులో ఉన్న దానిమ్మ పంటను చూపుతున్న సర్పంచు షబ్బీర్



టమోటా మొక్కలను నాటుతున్న సర్పంచు

అమడగూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త

తాను పంటలను సాగుచేస్తూ పలువురికి ఉపాధి కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు అమడగూరు సర్పంచు షబ్బీర్. అమడుగూరు - బిల్లూరు సరిహద్దుల ప్రధాన రహదారి ప్రక్కన సర్పంచు షబ్బీర్ దానిమ్మ పంటతో పాటు టమోటా పంట సాగుచేస్తూ దాదాపు 50 కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. సర్పంచు షబ్బీర్ చిన్నతనం నుండి ఫ్రూట్స్ మర్చంట్‌గా బెంగళూరు, సిడ్లగట్ట, చిక్‌బల్లాపూర్, హైదరాబాద్, అనంతపురం, తదితర పట్టణాల్లో వ్యాపారం చేస్తూ తన సొంత ఊరైన అమడుగూరులో పలు నిరుపేద కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ వారి జీవితాలను మెరుగుపరచాలనే ఉద్దేశంతో 10 ఎకరాల్లో దానిమ్మ తోట, 10 ఎకరాల్లో టమోటా తోట సాగుచేస్తున్నారు. పండిన పంటలను ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు చేస్తూ తనను ఆశించిన వారికి ఎంతో కొంత సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు సాగుతున్నారు షబ్బీర్. ఈ సందర్భంగా సర్పంచు షబ్బీర్ మాట్లాడుతూ రైతు పడుతున్న కష్టాలను ప్రభుత్వం గుర్తించి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని, రైతేరాజుగా భావించి రైతులకు సమాజంలో గౌరవం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనం

నల్లమాడ ఆగస్టు 31 ప్రభాతవార్త,

వినాయక చవితి పండగ సందర్భంగా మండపాలలో ఐదు రోజుల పాటు పూజలు అందుకున్న బొజ్జ గణపయ్య లను ఆదివారం నల్లమాడలో భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా యువకులు కొలహలం, మహిళల నృత్య ప్రదర్శన చేస్తూ గ్రామ పురవీ ధుల గుండా ఉత్సాహంగా బొజ్జ గణపయ్యలను ఊరేగించారు. పెద్ద ఎత్తున బాలాసంచ పేలుస్తూ యువకులు కేరింతలు కొడుతూ ముందుకు సాగారు. అనంతరం సమీపంలోని సిగినేకుంట వద్ద చెరువులో వినాయక విగ్రహాలను భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



ఊరేగింపుగా వెళుతున్న వినాయకుడు

# వేలంలో రూ.1.20 లక్షలకు దక్కించుకున్న వినాయకుని లడ్డు

యాడికి, ఆగస్టు 31 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామం ఎల్లమ్మ ఆలయ సమీపంలో ఏర్పా టు చేసిన వినాయకుని మంటపం వద్ద ఆదివారం వినాయకుని లడ్డు వేలం నిర్వహించారు. ఈ వేలంలో సర్పంచు తలారి అరుణ నాగేష్ కుటుంబానికి చెందిన తలారి నాగేష్ పాల్గొని 1.20 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. లీలావతి వృద్ధాశ్రమం సమీపంలో ఏర్పాటు చేసిన వినాయ కుని లడ్డు ధర లక్షలు పలకడం మరో విశేషం. పరిమి విజయసిం హనాయుడు 1.5 లక్షల రూపాయలకు వేలం పాట పాడి లడ్డును దక్కించుకోవడం విశేషం.



వేలంపాటలో దక్కించుకున్న లడ్డును ఊరేగింపుగా తీసుకెళుతున్న దృశ్యం

## పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడమే మా లక్ష్యం - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఆగస్టు 31 ప్రభాతవార్త
నియోజకవర్గంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడమే మా లక్ష్యమని, రేసును నిర్వహించడం మా ఉద్దేశ్యం కాదని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. ఆదివారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ..ఈ మోటారు స్పోర్ట్స్ ఆర్గనైజర్స్ గతంలో కుప్పంలో కూడా ఇలాంటి ఈవెంట్‌ను విజయ వంతంగా నిర్వహించారు. ఆ విజయంతో అక్కడ 50 ఎకరాల స్థలం పర్యాట క అభివృద్ధికి కేటాయించ బడిందన్నారు. చేసే ప్రతి పని ప్రజల అభివృద్ధి, నియోజకవర్గ అభివృద్ధి కోసమే అన్నారు. ఇటీవల నార్పల, శింగనమల ప్రాంతాల్లో జరిగిన స్పోర్ట్స్ కార్లు, బైక్ రేస్‌లు ప్రజల్లో విశేష ఆకర్షణగా నిలిచాయి.

యువత పెద్ద ఎత్తున వీక్షించడానికి తరలి వచ్చారని, గ్రామస్తులు వ్యక్తం చేస్తున్న ఆందోళనలను గౌరవిస్తున్నామని ఈ వెంట్ నిర్వహణ లో అన్ని అధికార అనుమతులు, మెడికల్ డాక్టర్లు అందుబాటులో ఉంచడం, వేగ నియంత్రణ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ వెంట్‌ను జాతీ య స్థాయిలో గుర్తింపు పొందిన మోటారు స్పోర్ట్స్ సంస్థ సురక్షితంగా నిర్వ హిం చిందన్నారు. పోటీల్లో పాల్గొన్న వారిలో ఐశ్వర్య పిసాయి మూడు సార్లు వరల్డ్ ఛాంపియన్, నిఖిత తమెలె ఇటీవల ఇండోనేషన్ ర్యాలీ విజేత, ఫోబే అరుణాచలం నుంచి ప్రముఖ రైడర్లు ఉండటం శింగన మల నియోజకవర్గానికి గర్వ కారణం అన్నారు. ముఖ్యంగా చెప్ప దలుచుకున్నది ఏమిటంటే మా ఉద్దేశ్యం రేస్‌ను ప్రోత్సహించడం కాదు, శింగ నమల నియోజకవర్గాన్ని పర్యాటక స్థలంగా సాంస్కృతిక క్రీడా రంగాల్లో కొత్త అవకాశాలను సృష్టించే దిశగా మాత్రమే ఈ ఈవెంట్ ప్రదర్శన జరిగింద న్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పర్యవేక్షణ మాకు అత్యంత ప్రాధా న్యం. భవిష్యత్తులో ఇటు వంటి కార్యక్రమాలు సమాజానికి ఎటువంటి ఇబ్బం ది కలగకుండా కేవలం పర్యాటక ఆకర్షణల రూపంలో సురక్ష వాతావరణంలోనే నిర్వహించడం జరుగుతుందన్నారు.


మాట్లాడు తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

## నిర్మాణాన్ని పటిష్ట పరచండి, కార్మిక ఉద్యమాలను ముందుకు తీసుకు వెళ్ళండి

### - ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు పిలుపు
### - రెండవ రోజు విజయవంతమైన రాజకీయ శిక్షణ తరగతులు

అనంతపురం, ఆగస్టు 31 ప్రభాతవార్త బ్యూరో
నిర్మాణాన్ని పటిష్ట పరచండి, కార్మిక ఉద్యమాలను ముందుకు తీసుకు వెళ్ళండని ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. ఉమ్మడి అనంతపురం జిల్లా భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో ఎన్జనర్స్ భవనంలో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణ తరగతు లలలో భాగంగా ఆదివారం రెండవ రోజు కూడా కొనసాగాయి. ఈ సందర్భ ంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు ప్రధాన వక్తగా విచ్చేసి మాట్లాడు తూ.. క్రింది నుండిపై వరకు నిర్మాణాన్ని పటిష్టపరుచుకోవాలని, కొత్త రంగా లలోకి ఐఎఫ్‌టియు విస్తరించాలని, కార్యకర్తలకు శ్రేణులకు కార్మిక వర్గ చైతన్యాన్ని అందించి, వారి తక్షణ, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి, అం తిమంగా సమ సమాజ నిర్మాణం కోసం సాగే నూతన ప్రజాస్వామిక విప్లవ సాధనకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్డీఏ కూటమి చేస్తున్న ఫాసిస్ట్ పాలనకు వ్యతిరేకంగా, లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా, కార్మిక చట్టాల అమలు కోసం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికుల ఉద్యోగ భద్రత కోసం, ఉపాధి భద్రతక కోసం పోరాడాలని పిలుపునిచ్చారు . కాం టాక్ట్ అవుట్సోర్సింగ్, స్కీం వర్కర్ల కార్మికులకు తక్కువ వేతనాలు ఇస్తూ వెట్టి చాకిరీ చేయించుకుంటూ ప్రభుత్వమే శ్రమ దోపిడీ చేయడం జరుగు తోందన్నారు. అసంఘటిత కార్మికులకు యాజమాన్యాలు అరకొర వేత నాలు ఇస్తున్న వారి మీద లేబర్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేద న్నారు. పై తెలుపుతున్న వారం దరి కోసం ఐఎఫ్‌టియు పనిచే స్తూ బలమైన కార్మిక ఉద్యమా న్ని నిర్మించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయల సీ మ జిల్లాలలో పరిశ్రమలను స్థాపించి చదువుకున్న నిరుద్యోగు లకు ఉపాధి అవకాశాలు కల్పిం చాలని డిమాండ్ చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసమే పనిచేస్తు న్నాయన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యత పోరాటాల ద్వారా బలమైన ఉద్యమాల నిర్మించడం ద్వారానే వాటిని అడ్డుకోగల ుగుతా మని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఐఎఫ్‌టి యు జిల్లా ఉపా ధ్యక్షులు చిక్కన్న వ్యవహరించారు. ఐఎఫ్‌టియు జిల్లా కమి టీ సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్, రామిరెడ్డి, రామాంజనయులు, సురే ష్ మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్, జిల్లా కమిటీ సభ్యులు మా రుతి, నగర అధ్యక్షులు దావీద్ ఉపాధ్యక్షులు నాగరాజు, కమిటీ సభ్యులు మాబు, నర్సప్ప, నాగభూషణం, లింగమయ్య, బాలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఐఎఫ్‌టియు నాయకులు జె.వెంకటేశ్వర్లు

## డీఎస్సీలో మరో మూడు నకిలీ సర్టిఫికెట్లు వెలుగులోకి

### - ఇప్పటికే ఒకటి వెలుగులోకి - అందులో ఒక అభ్యర్థి ఆస్పత్రి నుండి సర్టిఫికెట్లతో పరార్
### - సర్టిఫికెట్ల పరిశీలనలో అవాక్కయిన విద్యాశాఖ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త
మెగా డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలల్లో నకిలీ సర్టిఫికెట్లు వెలుగులోకి వస్తున్నా యి. అందులో ఇప్పటికే ఒకటి వెలుగులోకి రాగా ఆదివారం మరో మూడు వెలుగులోకి రావడంతో విద్యాశాఖ అధికారులు అవాక్ అవుతు న్నారు. అనంతపురం జిల్లాలో 807 టీచర్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు గత మూడు రోజులుగా నగర శివారు ఆలమూరు రోడ్డులో ఉన్న శ్రీ బాలాజీ పీజీ కళాశాలలో సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను నిర్వహించారు. ఇందుకు 757 మంది అభ్యర్థులు హాజరుకాగా అందులో 748 మంది అభ్యర్థులు సర్టిఫికెట్ల పరిశీలనను పూర్తి చేసుకున్నారు. అదేవిధంగా మరో తొమ్మిది మంది అభ్య ర్థులు గైరహాజరు కావడంతో వారిని కూడా సర్టిఫికెట్ల పరిశీలనకు విద్యాశాఖ అధికారులు పిలవడంతో అందులో ఏడు మంది హాజరయ్యారు. మరో ఇద్దరు నాట్ విల్లింగ్ ఆప్షన్ ఇవ్వడం జరిగింది.

**నాలుగు నకిలీ సర్టిఫికెట్లు వెలుగులోకి :** మెగా డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికె ట్ల పరిశీలనలో హెచ్ఐ, ఎంఐ, ఓహెచ్, పీహెచ్ క్యాటగిరిలోకి చెం దిన 24 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లను కర్నూలు, అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలకు రెఫర్ చేయడం జరిగింది. అందులో విహెచ్ క్యాట గిరి అభ్యర్థి కాయపాటి నరేష్ దరఖాస్తు సమయంలో 46-50 శాతం విహె చ్ ఉన్నట్లు సర్టిఫికెట్ పెట్టడం జరిగింది. డాక్టర్లు పరిశీలించిన తర్వాత కేవల ం 10శాతం మాత్రమే విహెచ్ ఉన్నట్లు సర్టి ఫికెట్ ఇవ్వడం జరిగింది. అదేవి ధంగా విహెచ్ అభ్యర్థి జి.అ ంజన్నప్ప 40-50 శాతం విహె చ్ ఉన్న సర్టిఫికెట్‌తో దరఖాస్తు చేసుకున్నారు. డాక్టర్లు చెకప్ చ ేసిన తర్వాత కేవలం 30 శాతం మాత్రమే విహెచ్ ఉన్నట్లు సర్టిఫి కట్ ఇవ్వడం జరి గింది. అలాగే ఎంఐ అభ్యర్థి కె.శ్రీనివాసులు 66-70 శాతం ఎంఐ ఉన్న సర్టిఫి కెట్‌తో దర ఖాస్తు చేసుకున్నారు. అనంతపురం జిజిహెచ్‌లో డాక్టర్ చెకప్ కోసం పంపగా అక్కడ హాజరైె డాక్టర్లు పలు ప్రశ్నలు వేయడంతో అక్కడ నుండి సర్టిఫికెట్లతో పరార్ అయ్యారు. అలాగే ఓహెచ్ అభ్యర్థి పి.సరస్వతి 51-55 శాతం ఓహె చ్ ఉన్న సర్టిఫికెట్‌తో దరఖాస్తు చేసుకున్నారు. డాక్టర్లు పరిశీలించిన తర్వాత ఇలాంటి ఓహెచ్ లేదని ధ్రువీకరించారు. ఇలా నలుగురు అభ్యర్థుల నకిలీ సర్టిఫికెట్లు వెలుగులోకి వచ్చాయి. ఈ విషయాన్ని కమిషన్ దృష్టికి తీసు కువెళ్లామని, కమిషనర్ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు తెలిపారు.


సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను పరిశీలిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు (ఫైల్‌ఫోటో)

## వెళ్లి రావయ్యా.. బొజ్జ గణపయ్యా..

మడకశిర టౌన్ ఆగస్టు 31 ప్రభాతవార్త.
మడకశిర పట్టణంలోని ఆదివారం వినాయకుడి నిమజ్జనం కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయి. నవరాత్రులు ఐదు రోజు లపాటు పూజలు అందుకున్న ఆర్యవైశ్య సంఘం వర్తక గణపతి ఘననాథుడు పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం పెద్దలు, యు వత, మహిళలు, భక్తులు కేరళ నుండి వచ్చిన మంగళ వాద్యా లతో గణనాథుడిని కన్యక పరమేశ్వరి అమ్మవారి ఆలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు అంగరంగ వైభవంగా యు వత, మహిళలు పాటలు పాడుతూ, స్టెప్పులు వేస్తూ, కేరిం తల తో ఆర్యవైశ్య సంఘం తరఫున పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహి స్తూ గణేష్ విగ్రహాన్ని నిమజ్జనానికి హారతులిచ్చి పంపించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు గోపాల్ కృష్ణ, బైసాని కీర్తి, బైసాని కళ్యాణ్ కృష్ణ,గోల్డ్ షాప్ అనంత్, హరినాథ్ గుప్తా, అనంత్, తిరు మల టెక్స్టైల్స్ వెంకట్ రాజు, ప్రేమ్ నాథ్ గుప్తా, సత్య బాలాజీ, సీఏ, నటరాజ్, శివరాంబాబు,పని, శ్రీకాంత్,చిన్ని, సిద్ధగిరి సతీష్,గోపీనాథ్, గుండార్ల అరుణ్, గుండుమల రాజే ష్, యువత,మహిళలు,ఆర్యవైశ్య సంఘం పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.


ఊరేగింపుగా నిమజ్జనానికి తరలి వెలుతున్న వాసవి కిరాణాదుకాణం, వర్తక గణపతి.


గణపతి బప్పా మోరియా అంటూ ఆర్యవైశ్య సంఘం మహిళలు కేరింతలు కొడుతున్న దృశ్యం

## నగరంలో నిమజ్జనానికి తరలిన గణనాధుల దృశ్య మాలిక











## అర్హులైన వారందరికీ పెన్షన్లు పంపిణీ చేయండి - జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తి, ఆగస్టు 31, ప్రభాతవార్త
అర్హులైన వారందరికీ సెప్టెంబర్ 1న పెన్షన్లు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీ సత్యసాయి జిల్లాలో ఆగస్టు నెలకు గాను 2,64,384 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.115. 68 కోట్లు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పంపిణీ రేపటి నుండి రెండు రోజులపాటు 544 గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో జరగనుంది అని వివరించారు. వివిధ కారణాల వలన అర్హత కోల్పోయిన 7,163 మందికి నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అనర్హులైన వారందరికీ ప్రభుత్వం మండల పరిషత్ అభివృద్ధి అధికారి / మునిసిపల్ కమిషనర్ వారి లాగిన్ ద్వారా ఆగస్టు 31వ తేదీ వరకు అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించిందని తెలిపారు. అప్పీల్ చేసిన వారందరికీ సెప్టెంబర్ 1 మరియు 2 తేదీలలో యథాతథంగా పెన్షన్లు పంపిణీ చేయబడ తాయ న్నారు. అలాగే అప్పీల్ చేసుకున్నవారు తప్పని సరిగా సెప్టెంబర్ నెలలో నిర్వహించబడే రీఅసెస్మెంట్ క్యాంపులకు హాజరు కావలసి ఉంటుం దని తెలిపారు. సమీప జిల్లా ఆసుపత్రి/ఏరియా ఆసుపత్రిలో వైద్యులచే పునఃపరిశీలన జరిపించుకోవాలనీ, అందులో 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వికలాంగత ధృవీకరించబిబడినవారు వికలాంగుల పెన్షన్ పొందడా నికి అర్హులవుతారని కలెక్టర్ వెల్లడించారు. మండల/మున్సిపల్ ప్రత్యేకా ధికారులు పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని సమగ్రంగా పర్యవేక్షించి, ప్రతి అర్హుడికి పింఛను అందేలా చర్యలు తీసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## నాగార్జునరెడ్డితో మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ భేటీ

అనంతపురం, ఆగస్టు 31 ప్రభాతవార్త బ్యూరో
రాయలసీమలో సాగునీటి సమస్యలు, వాటి సాధన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విషయంలో తీసుకోవాల్సి న చర్యలపై మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ ఆదివారం తాడపత్రిలో రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డిని కలిసినట్లు సమాచారం. యల్లనూర్ రోడ్డులోని రఫ్ కార్యాలయానికి వచ్చి రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పి రెడ్డి నాగార్జున రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. గతంలో సమైక్యాంధ్ర ఉద్యమంలో కలిసి పనిచేసిన పరిచయం మా మధ్య ఉన్నది కాబట్టి నిరంతరము మా రాయలసీమ ఉద్యమ నిబద్ధతను గమనిస్తూ ఉన్న మాజీ మంత్రి ఈ సందర్భంగా మమ్మల్ని అభినందించారు అని నాగార్జున రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌పార్టీ సపోర్ట్ కూడా రాయలసీమ ప్రాంత ఉద్యమానికి కావాలని నేను మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్‌ను కోరినట్లు ఆయన వెల్లడించారు. అందుకు ఆయన సానుకూల ంగా స్పందించారన్నా రు. మరోసారి కూర్చోని కూలంకు షంగా చర్చి ద్దామని మాజీ మంత్రి తెలియజేసినట్లు నాగార్జున రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రఫ్ సభ్యులు పుట్లూరు బాస్కర్ రెడ్డి, యక్కలూరు రంగ నాయకులు, నూర్ మహమ్మద్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.


మాజీ మంత్రి శైలజానాథ్‌తో నాగార్జునరెడ్డి

## సోదరభావానికి ప్రతీక వినాయక చవితి

### - వినాయక ఉత్సవ శోభాయాత్రను ప్రారంభించిన ఎస్పీ జగదీష్

అనంతపురం వైద్యం ఆగస్టు 31 ప్రభాతవార్త
కుల మతాలకలితంగా అందరూ ఏకమై సోదరభావంతో చేసుకునే అరుదైన పండుగ వినాయక చవితి ప్రకాం తంగా నిమజ్జనం సాగేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు. వినాయక చవితి ఉత్స వాల ముగింపు సందర్భంగా ఆదివారం సాయంత్రం స్థానిక సప్తగిరి సర్కి ల్లోని వినాయక చోక్లో జరిగిన సమా వేశానికి ఎస్పీ జగదీష్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఓం పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం శోభాయాత్రను జడ్పీ చైర్ వర్మన్ బోయ గిరిజమ్మ, మేయర్ వాసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహి త్య, కోగటం విజయ భాస్క రరెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు సందరెడ్డి శ్రీని వాస్, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు పరుచూరు రమేష్ తదితరు లతో కలిసి లాంచనంగా ప్రారంభించారు. ముఖ్య వక్తగా కరీంనగర్ నుండి వచ్చిన విద్యాభారతి ప్రతినిధి లక్ష్మణ రావు మాట్లాడుతూ సనాతన భారతీ య సంస్కృతిలో పర్వదినాల విష్టతను వివరించారు. వినాయక ఉత్సవ సమితి గత 42 ఏళ్లగా సాగిస్తున్న కృషిని ఆనంతకు ప్రత్యేక ఆకర్ష ణగా నిలిచిన వినాయక చౌక్ గణేష్ ఉత్సవ సమితి వివిధ పురాణ ఘట్టాలను నగరవాసులకు పరిచయం చేయడానికి సాగు తున్న కృషిని అభినందించారు. ఈ సందర్భంగా నాట్యా చార్యులు దేవరకొ ండ కౌసల్య శిష్యబృం దాల శాస్త్రీయ నృత్యా లు, కోలాట ప్రదర్శనలు, సాంస్కృతిక సంబ రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్సవ సమితి నాయకు లు నాగన్న, వేణుగోపాల్, రామచంద్రయ్య, దీప్తి మురళీ, లలిత్ కుమార్, హిందూ వాహని మందరపు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విద్యా భారతి ప్రతినిధి లక్ష్మణరావు

## క్రికెట్ టోర్నమెంట్ విజేత తాడిపత్రి జట్టు

యాడికి, ఆగస్టు 31 ప్రభాతవార్త
యాడికి మండలం రాయలచెరువు గ్రామంలోని సివిఆర్ క్రీడామైదానంలో గత 25 రోజుల నుండి నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగి సింది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో తాడిపత్రి జట్టు యాడికి జట్టుపై సునాయా సంగా విజయం సాధించింది. టాస్ గెలిచిన యాడికి జట్టు తాడి పత్రి జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించగా నిర్ణీత 12 ఓవర్లకు 131 పర ుగులు చేసింది. 132 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన యాడికి జట్టు 101 పరుగులు మాత్రమే సాధించి రన్నర్ ఆఫ్‌గా నిలిచింది. ఫైనల్‌లో ప్రతిభ కనబరిచిన దాదాపీర్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపిక య్యాడు. ఈ సందర్భంగా నిర్వాహకులు టోర్నమెంట్ ఆద్యంతం విశేష ప్రతిభ కనబరిచిన వివిధ గ్రామాల జట్ల క్రీడాకారులను మెమొంటోలతో సత్కరించారు. బెస్ట్ బ్యాటింగ్ తాడిపత్రి అశ్రాఫ్, బెస్ట్ బౌలర్ రాయల చెరువు ఖలీల్‌బాష, బెస్ట్ ఆల్ రౌండర్ రాయ లచెరువు లోకేష్, బెస్ట్ క్యాచ్ నవాజ్ తాడిపత్రి, బెస్ట్ సెంచరీ అరుణ్ కుమార్ యాడికి క్రీడాకా రులకు నిర్వాహకులు ఘనంగా సత్క రించారు. కాగా ఫైనల్లో ప్రతి సిక్స్‌కు వంద రూపాయలు, హ్యాట్రిక్ సిక్స్‌లకు 500 రూపాయలు, ఒకే ఓవర్‌లో మూడు సిక్స్‌లకు 3 వేల రూపాయలు, హ్యాట్రిక్ వికెట్లకు 500 రూపాయలు, ఇన్నింగ్స్ మొదటి బంతికి వెయ్యి రూపాయలు చొప్పున రాయలచెరువు గ్రామానికి చెందిన పలువురు యువకు లు బంపర్ ఆఫర్లు ప్రకటించి ఇటు క్రీడాకారులను ఉత్తేజ పరుస్తూ, మరోవైపు ప్రేక్షకులను ఉర్రూ త లూగించారు. ఈ బంపర్ ఆఫర్లను క్రీడాకారులు సద్వి నియోగ పరు చుకుని పరుగులతో పాటు డబ్బుల వర్షం కురిపించు కోవడం ప్రేక్షకులను అబ్బురపరిచింది. గత వారంలో తాడిపత్రి - గుత్తి జట్ల మధ్య జరిగిన మ్యాచ్ చివరకు ఫలితం కొరకు సూపర్ ఓవర్‌కు దారి తీయ డం, క్వార్టర్ ఫైనల్లో జరిగిన ఆ మ్యాచ్‌లో గుత్తి వెను తిరగడం పాఠకులకు విదితమే. టోర్నమెంట్ నిర్వాహకులు గుత్తి జట్టు యొక్క ప్రతిభను గుర్తించి ప్రతిభ పురస్కారంతో పాటు 5 వేల రూపా యల నగదు అందచేయడం రాయ లచెరువు యాజమాన్యం వారి ఔన్నత్యానికి, క్రీడా స్ఫూర్తికి నిదర్శ నమని క్రీడాకారులు చర్చించుకోవడం విశేషం. ప్రథమ బహుమతి విజేత తాడిపత్రి జట్టుకు కమ్మ సంఘం 40 వేల రూపా యలను మాజీ సర్పంచు గోపాల్‌నాయుడు చేతుల మీదుగా, ద్వితీయ బహుమతి యాడికి జట్టుకు 30 వేల రూపాయలతో పాటు ట్రోఫీని రంగనా థ్‌చౌదరి నిహాన్ బండారులు అందచేశారు. తృతీయ బహుమతి రాయలచెరువు జట్టుకు వాల్మీకి సంఘం సభ్యు లు డాక్టర్ శివయ్య సుధాకర్ తదిత రులు 20 వేలు నగదుతో పాటు ట్రోఫీని అందచేశారు. నాల్గవ బహుమతి నరసాపురం జట్టుకు 10 వేల రూపాయలు శ్రీవిద్య ఇంగ్లీష్ మీడియం స్కూ ల్ యాజమా న్యం సుదర్శన్ చేతులమీదుగా నగదుతో పాటు ట్రోఫీని అంద చేశారు. ట్రోఫీలను సంజీవరాయ చారిటబుల్ ట్రస్ట్ తరుపున అనిల్‌కుమార్ అందచే శారు. రాయలచెరువుకు చెందిన రవి కూల్ డ్రింక్స్ వారు తాగునీ టిని అందించగా, ఫైనల్‌లో అమిలినేని శ్రీధర్ సోదరులు ప్రేక్షకులకు, క్రీడా కారులకు అన్నదా నం నిర్వహించారు. రాయల చెరువు యాజమాన్యం దాత లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి వారిని అభినందించారు. ఈ కార్యక్ర మంలో పెద్దఎత్తున క్రీడాకారులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.


క్రీడాకారులకు నగదును అందచేస్తున్న వాల్మీకి సంఘం సభ్యులు


ఆయా జట్లకు ట్రోఫీలను అందచేస్తున్న నిర్వాహకులు

## బిక్షగాడు కాదు..లక్షాధికారే..! ః ఆర్థికంగా దెబ్బతిని..అనాథగా మారి..!

### ః 4 ఏళ్లుగా..550 కి.మీ. దూరంగా..పిచ్చివాడుగా..! ః బంధువుల చెంతకు చేర్చిన ఉపాధ్యాయుడు రవీంద్ర

తాడిపత్రి, ఆగస్టు 31, ప్రభాతవార్తః ఒకప్పుడు అతనిది రూ. కోట్లతో వ్యాపారం, తెలంగాణాకు చెందిన ఓ మాజీ ముఖ్యమంత్రికి ఆయ నది అత్యంత సన్నిహిత కుటుంబం, తల్లిదండ్రులు, భార్య, పిల్లలు, బంధువులతో ఎంతో హుందాగా బతికిన కుటుంబ ఆయనది. అలాంటిది ఒక్కసారిగా వ్యాపారంలో వచ్చిన నష్టంతో పరిస్థితులన్నీ తలకిందులయ్యాయి. మానసిక క్షోభను భరించలేక, అయినవారి ఈసడింపును తట్టుకోలేక మతిస్థిమితాన్ని కోల్పోయాడు. 4 ఏళ్ల కిం దట 550 కి.మీ. పైగా దూరమున్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద గుండవల్లి నుంచి లక్ష్మణ్ గౌడ్ అనే వ్యక్తి తాడిపత్రి రూరల్ పరిధిలోని గంగాదేవి పల్లికి వచ్చాడు. అప్పటి నుంచి ఓ పిచ్చివాడుగా అవతారం మారి చుక్కలూరు నుంచి గంగాదేవి పల్లికి, తిరిగి గంగాదేవి పల్లి నుంచి చుక్కలూరుకు ప్రతి రోజు తిరగడమే పనిగా పెట్టుకున్నాడు. ఎవరైనా జాలి తలచి ఇంత అన్నం పెడితే తినడం తప్ప ఎవరికీ ఏ హానీ తలపెట్టని వాడుగా ఈ జాతీయ రహదారి గుండా తరచూ తిరిగేవారికి అతను సుపరిచితుడే. అందరూ ఓ పిచ్చివానిగా చూసి అతని నేపథ్యం గురించి ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. పై పెచ్చు కొందరు బుద్ధిహీనులు తమకు మట్కా నెంబరు చెప్పమని వెంటపడటం, అతను చెప్పిన అంకె ఏదో ఒకటి రాసుకోవడం, అది యాధృచ్చికంగా తగిలితే మరొకరు అతని వెంటపడటం రివాజుగా మారింది. ఈ నేపథ్యంలో తాడిపత్రి నుంచి యాడికికి తరచూ రాకపోకలు సాగించే రవీంద్ర అనే ఉపాధ్యాయునికి అతని మాట తీరు ప్రత్యేకంగా అనిపించడంతో క్రమంగా మాట కలిపి అతనితో వివరాలు రాబట్టాడు. ఆంగ్లంలో స్పష్టంగా రాయడం, బాగా మాట్లా డే వారితో పద్ధతిగా ప్రవర్తించడంతో ఆ ఉపాధ్యాయుడు అతనితో చిరునామా సేకరించాడు. స్వతహాగా అక్షర అనాథ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థను నిర్వహిస్తున్న రవీంద్ర ఫేస్‌బుక్‌లో లక్ష్మణ్ గౌడ్ ఫోటోలను, వివరాలను అప్‌లోడ్ చేసి తెలంగా ణకు చెందిన ఓ స్వచ్ఛంద సంస్థకు అతని బంధువుల వివరాలు సేకరించ మని అభ్యర్థించారు. అంతే ఒక్కరోజులో లక్ష్మణ్‌గౌడ్ కుటుంబ సభ్యులకు విషయం తెలిపామని, వారు వచ్చి అతనిని తీసుకొని వెళతారని, వారి ఫోన్ నంబరును కూడా రవీంద్రకు పంపారు. సమాచారం పంచుకోవడం, ఆదివారం అతని బంధువులు వాహనంలో వచ్చి తమ వ్యక్తిని నాలుగు ఏళ్ల పాటు ఆదరించిన చుక్కలూరు, గంగాదేవి పల్లి పరిసర గ్రామాల ప్రజలకు, ఉపాధ్యాయులు రవీంద్రకు కృతజ్ఞతలు తెలిపి వెంట తీసుకొని పోయారు. ఈ సందర్భంగా అతని మేనమామ, స్నేహితులు మాట్లాడుతూ లక్ష్మణ్‌గౌడ్ మహారాష్ట్రలో రూ. 1.5 కోట్ల పెట్టుబడితో బార్ అండ్ రెస్టారెంట్ నిర్వహిం చేవాడని, అందులో మోసపోయిన అతను ఆర్థికంగా అంతా నష్టపోయాడని, దీంతో అతని తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడని, అతని భార్య అతన్ని వదిలేసి ఇద్దరు పిల్లలతో పుట్టింటికి వెళ్లిపోయిందని, దీంతో ఆత్మన్యూనతకు గురైన లక్ష్మణ్ గౌడ్ పుట్టపర్తికి వెళ్లి వస్తానని నాలుగేళ్ల కిందట ఇళ్లు విడిచి వచ్చి ఇప్పుడు తమ కళ్లెదుట కనిపించాడని వారు తెలిపారు. నిత్యం పిచ్చి వాడుగా తమ కళ్లెదుట తిరిగే వ్యక్తి బిక్షగాడు కాదని, ఒకప్పుడు లక్షాధికా ోనని తలచుకొని స్థానికులు సంభ్రమాశ్చర్యాలకు గురవుతున్నారు.


లక్ష్మణ్‌గౌడ్‌ను బంధువులకు అప్పగిస్తున్న ఉపాధ్యాయులు రవీంద్ర


మతిస్థిమిత ం లేక జాతీయ రహదారినే నివాసంగా మార్చుకున్న లక్ష్మణ్‌గౌడ్

## అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనం

గాండ్లపెంట, ఆగస్టు 31 ప్రభాతవార్త
మండలంలోని కటారుపల్లి పంచాయతీలో అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనాన్ని నిర్వహిం చారు ఈ కార్యక్రమానికి కేరళ వైద్య కారులను , కూచి పూడి నాట్య ప్రదర్శన బాగా ఆకట్టు కున్నాయి వందల సంఖ్యలో ప్రజలు నిమజ్జనానికి తరలివచ్చారు అదేవిధంగా ఆదివారం రాత్రి ఆర్కెస్ట్రాను నిర్వ హించారు వీటన్నిటికీ దాత తుంగ నంద వేమారెడ్డి భరించుకున్నారు అయితే గ్రామంలో పండగ వాతావరణం నెలకొల్పాలన ఉద్దేశంతోనే మరియు అందరిని ఏకతాటిపై తీసుకురావాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నం ద వేమారెడ్డి పేర్కొ న్నారు అదేవిధంగా ని మజ్జనానికి వచ్చి నటువంటి ప్రజలకు అన్నదాన కార్యక్ర మాన్ని కూడా నిర్వ హించారు


వినాయకున్ని నిమజ్జనం చేస్తున్న దృశ్యం